
# శంకరాచార్యుల వారి

# జాగ్రత పంచకం

వివరణ : బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు



## శంకరాచార్యుల వారి

# జాగ్రత పంచకం



వివరణ : బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు


మొదటి ముద్రణ : ఆగస్టు, 2025

ప్రతులు : 2,000

వెల : రూ..40/-



పుస్తకముల కొరకు :-

**తటవర్తి వీరరాఘవరావు,**


తటవర్తివారి వీధి, భీమవరం - 534 201.

సెల్ : 94901 71853, 9440309812

# తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) సాధనలో స్థితులు | - | రూ.80/- |
| 3) జ్ఞానమాల | - | రూ.70/- |
| 4) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 5) బుద్ధుని సూక్తులు | - | రూ.70/- |
| 6) జీవిత పరమార్థం | - | రూ.70/- |
| 7) గురుపౌర్ణమి విశిష్ఠత | - | రూ.60/- |
| 8) మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 9) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 10)పంచకోశాలు | - | రూ.60/- |
| 11) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 12) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 13) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |

పుస్తకముల కొరకు : **తటవర్తి వీర రాఘవరావు**, తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్:9440309812,



# Tatavarthy Raghavarao Sir Books in English

| | | |
|---|---|---|
| 1. | Life Science (Part-I) | Rs.120 |
| 2. | Why is Guiding Not Meditation ? | Rs.100 |
| 3. | Die before death! | Rs.120 |
| 4. | The Law of Karma | Rs.100 |
| 5. | What is Meditation? | Rs.80 |
| 6. | True Path | Rs.80 |
| 7. | Why soul-knowledge ? | Rs.70 |
| 8. | What comes after death ? | Rs.70 |
| 9. | How to improve Financial Status ? | Rs.60 |
| 10. | Wisdom is attained only through Meditation | Rs.60 |
| 11. | What is Intention? | Rs.50 |
| 12. | Why is this life? | Rs.50 |
| 13. | Vegetarian Food Is Human Food | Rs.50 |
| 14. | Meditation for the Development of Students | Rs.40 |
| 15. | Non violence and vegetarianism | Rs.40 |

# శంకరాచార్యుల వారు చెప్పినటువంటి
# జాగ్రత పంచకంలో
# "మొదటి బోధ"

శంకరాచార్యులు వారు కొన్ని విషయాలు చెప్తూ వీటి విషయంలో మీరు జాగ్రత్తగా ఉండండి అని చెప్పడం జరిగింది. శంకరాచార్యులు వంటి గొప్పవారు చెప్పారంటే వాటి పట్ల మనం చాలా జాగ్రత్త వహించాలి. ఆయన మన లాభం గురించే చెప్పారు. పంచకం అంటే ఐదు. జాగ్రత పంచకం అంటే 5 విషయాలలో జాగ్రత్తగా వుండాలని ఆయన బోధించారు.

**"మాతా నాస్తి, పితా నాస్తి, నాస్తి బంధు సహోదరః**
**అర్థం నాస్తి, గృహం నాస్తి, తస్మాత్ జాగ్రత జాగ్రత"**

తాత్పర్యం:- తల్లి, తండ్రి, బంధువులు, అన్నదమ్ములు, ధనము, ఇల్లు ఇవి అన్నీ మిథ్యయే. ఇవి ఏవీ కూడా నిజంగా లేవు అందుచేత ఓ మానవులారా జాగ్రత్తగా ఉండండి.

ఇది మీకు "నేను దేహం కాదు ఆత్మ" అని తెలుసుకున్నప్పుడు అర్థమవుతుంది. ఇది అర్థం చేసుకున్నవాడు జ్ఞాని, ఇది అర్థం కాకపోతే మీరు ఇంకా అజ్ఞానంలో ఉన్నట్టే.

అజ్ఞానంలో ఉంటే నష్టం ఏమి లేదు జన్మలు పెరుగుతాయి అంతే. జన్మలు పెరిగినా కూడా నష్టం లేదు దుఃఖ పడుతూ ఉంటారు అంతే. కొంతమంది అనొచ్చు ఆ.. దుఃఖపడినా కొన్నాళ్ళకి ఎలాగూ పోతుంది కదండీ! అని. అలా నువ్వు నిర్లక్ష్యం చేస్తే ఆ దుఃఖాన్ని భరించలేని స్థాయికి వస్తావు, ఆత్మహత్యలు చేసుకోవాలనే స్థితికి వస్తావు.

ఆ స్థితికి ఎందుకు వస్తున్నావు? సృష్టిలో ఉన్నటువంటి ఈ సత్యాన్ని తెలుసుకోకపోవడం వల్ల, అవగాహన చేసుకోకపోవడం వల్ల. సృష్టిలో తల్లి, తండ్రి, బంధువులు, అన్నదమ్ములు, ధనం, ఇల్లు ఇలా వేటి కోసం అయితే తపన పడుతున్నారో, తాపత్రయ పడుతున్నారో, రాత్రి పగలు కష్టపడుతున్నారో, ఆరాట పడుతున్నారో, వాళ్లే జీవితం అనుకుంటున్నారో, ఎవరి కోసం, వేటి

కోసం తప్పులూ, పాపాలూ, చెయ్యకూడని పనులు చేస్తున్నారో, అధర్మంగా వ్యవహరిస్తున్నారో, దూషణలు చేస్తున్నారో, అవమానిస్తున్నారో ఇవేవి కూడా ఉండేవి కావు, అన్నీ కొన్నాళ్ళకి అదృశ్యం అయిపోయేవే, మాయమైపోయేవే అన్నది తెలియక.

అంతా కూడా సృష్టింపబడ్డారు. ఆ సృష్టికర్తతో అంటే ఆ పరబ్రహ్మతో ఈ సృష్టి అంతా సృష్టి చేయబడింది. పెద్దలు ఆయన్ని ఏమని పిలుస్తారంటే? జగన్నాటక సూత్రధారుడు అని పిలుస్తారు. అంటే ఈ జగత్తు అనే నాటకానికి సూత్రధారుడు, ఈ నాటకాన్ని ఆడిస్తున్నవాడు, ఆ నాటకంలో అంతా పాత్రదారులు మాత్రమే.

మీరు చూడండి ఒక నాటకంలో ఒకడు రాజు పాత్ర వేశాడు. వేస్తూ తాను నిజంగా రాజులా ఫీల్ అయిపోయి గర్విస్తాడు. ఎన్నో చేస్తాడు కాసేపటికి ఆ నాటకం అయిపోతుంది. ఆ నాటకంలో ఉన్నంతసేపు వాడు ఎవరిని పిలిస్తే వాళ్ళు వచ్చి, వాడు ఏమి ఆర్డర్ వేస్తే అవన్నీ చేస్తారు. వాడికి కోశాగారం ఉంటుంది, గొప్ప శయన మందిరం ఉంటుంది, సెట్టింగ్స్ తో పెద్ద కోట కూడా ఉంటుంది. వాడు నేను ఇంత గొప్పవాడిని, ఇవన్నీ నావే అని ఫీల్ అయిపోతాడు. కాని నాటకం అయిపోగానే ఒక్కటీ కనిపించదు, నాటకం అయిపోయాక ఏదైనా ఆర్డర్ వేస్తే ఎవ్వరూ రారు, ఆ శయన మందిరం ఉండదు, కోట ఉండదు, ఎవ్వరూ ఉండరు.

అలాగే ఇంకో నాటకంలో వాడు భర్త. ఆ నాటకం వేసేటప్పుడు ఆ భార్య పాత్ర వేసే ఆవిడను పిలిస్తే వస్తుంది, ఏమి చెప్తే అది చేస్తుంది, గట్టిగా మాట్లాడితే వణికిపోతుంది, నువ్వు వేషాలు వేశావంటే నా ఇంట్లో నుంచి వెళ్ళిపో అంటే భయపడిపోతుంది, దడదడ లాడించేస్తాడు. కాసేపటికి నాటకం అయిపోయాక ఇద్దరూ ప్రక్కప్రక్కనే కుర్చీలలో కూర్చుంటారు. ఇప్పుడు ఆర్డర్ వేయమనండి ఏమంటుంది? నువ్వు చెప్తే నేనెందుకు చెయ్యాలి? అంటుంది. ఇందాక నన్ను పొమ్మన్నావు కదా! ఇప్పుడు నేనే చెప్తున్నాను నువ్వే పో అంటుంది, వాడేం చేస్తాడు? చెప్పండి.

గుర్తుంచుకోండి ఇప్పుడున్న భార్య గాని, ఇప్పుడున్న భర్త గాని అంతా నాటకంలో పాత్రదారులు. ఎవరూ వుండరు. అందుకే శంకరాచార్యుల వారు జాగ్రత్త వహించండి అని చెబుతున్నారు. నేను గొప్పవాడిని, గొప్పదాన్ని అంటూ దూషణలు చేసినా, చేయకూడని పనులు చేసినా, ఆ కర్మలు ఉంటాయి తప్ప ఈ పాత్రదారులు ఎవ్వరూ ఉండరు. ఏమీ ఉండేవి కావు! అన్నీ మిథ్యే, మాయే, ఉండనివే, భ్రమే, భ్రాంతే!

వీటి గురించి నువ్వెందుకు ఆవేశపడతావు? ఎందుకు తప్పులూ, పాపాలూ చేస్తావు? నాటకంలో పాత్రలు నిజం అనుకుంటే ఎలాగా? నువ్వు నాటకంలో పాత్ర పోషిస్తున్నావే తప్ప, ఏదీ నిజం కాదు.

మహాభారతంలో అభిమన్యుడు చనిపోతే అర్జునుడు విలపిస్తే శ్రీకృష్ణుడు ఆయన్ని సూక్ష్మ శరీరంతో అభిమన్యుడు ఉన్న లోకానికి పంపించాడు. అక్కడ అభిమన్యుడ్ని చూడగానే అభిమన్యు.. అని పిలువగానే ఎవరు నువ్వు? అన్నాడు అభిమన్యుడు. అర్జునుడు ఆశ్చర్యపోయాడు అలా మాట్లాడితావేంటిరా? నేను నీ తండ్రిని అన్నాడు. ఏ తండ్రివి? అని అడిగాడు అభిమన్యుడు... అర్జునునికి మతి పోయింది మాట్లాడకుండా వెనక్కి వచ్చేసాడు.

అలా నాటకం అయిపోయిన తర్వాత నాటకంలో భార్యని ఏమే అని పిలిస్తే.. మర్యాదగా మాట్లాడండి అంటుంది. నువ్వు నా భార్యవే అంటే, ఏ భార్య? ఈ నాటకంలో భార్యను? ఇంకో నాటకంలో భార్యనా? అంటుంది. కనుక గుర్తుపెట్టుకోండి ఈ జీవితం కూడా ఒక నాటకం లాంటిదే.

శంకరాచార్యుల వారు ఇంకా ఏమన్నారంటే? అర్థం నాస్తి అంటే ధనం ఉండదు, అంటే నాటకం లోనిదే, గృహం నాస్తి అదీ నాటకంలోనిదే. ఇది తెలియక ఈ డబ్బు కోసం, ఇల్లు కోసం భర్తని ఎంతో మంది భార్యలు ఒత్తిడి చేస్తూ వుంటారు, కోపగించుకుంటారు. అందరికీ ఇళ్లు ఉన్నాయి మనకి ఇల్లు లేదు, నువ్వేం సంపాదిస్తున్నావు? అని వేదిస్తారు. భర్త రోజంతా ఆఫీస్లో పని చేసి అలిసిపోయి ఇంటికి రాగానే మొదలు పెడతారు, మనశ్శాంతి లేకుండా చేస్తారు.

లేని ఇల్లు కోసం గొడవలు పడడం ఎందుకు? ఉండని ధనం కోసం తప్పులు చేయడం ఎందుకు? ఈ పాప ఫలితం మూట కట్టుకోవడం ఎందుకు? అందుకే శంకరాచార్యుల వారు జాగ్రత్త నాయనా అంటున్నారు.

ఇవేమి ఉండనివి అన్నట్టుగానే నువ్వు జీవించు. వాళ్ళతో ఉండు తప్పులేదు వాళ్ళ మీద మమకారం పెంచుకోకు. లేని వాటి కోసం ఎందుకు? ఇన్ని రకాలైనటువంటి బాధలు. రాత్రి కల ఎంతో ఇది కూడా పగటి కల అంతే! మెలుకువ రాగానే అది కల అని ఎలా తెలుస్తుందో ఇప్పటిదాకా నిజం అనుకున్న జీవితం కూడా కల లాంటిదే అని చనిపోగానే తెలుస్తుంది. లేకపోతే మీ మూడో కన్ను తెరుచుకోగానే ఇదంతా కల అని మీకు అర్థమవుతుంది.

కలలో జరిగేదానికి ఎందుకు ఇన్ని రకాలైనటువంటి తప్పులు, పాపాలు, చేయకూడని పనులు చెయ్యడం? ఉండని వాటిని చూసుకుని ఎందుకు మురిసిపోవడం? ఎందుకు గర్వం, అహంకారం పెంచుకోవడం? సంపాదించుకోలేకపోయానని భాధ ఎందుకు? వాడెవడికో ఉందని నీకు ఎందుకు అసూయ? వాడికి మట్టుకు ఎక్కడుంటుంది? వాడు ఇవన్నీ నావి అనుకుంటున్నాడు, ఉండవని తరువాత తెలుస్తుంది.

కొంచెం ఆలోచించండి ఎన్ని బిల్డింగ్లు ఉన్నా ఒక్క బిల్డింగ్లో, ఒక్క గదిలోనేగా వాడు పడుకునేది? మిగతా వాటిలో వాడు ఉండడుగా? వాడు అన్నీ నావే అనుకుంటాడు. మీరు కూడా అలా అనుకోండి, మీకు ఏది కావాలంటే అది నాదే అనుకోండి, ఎంతో తృప్తిగా ఉంటుంది. అవన్నీ ఉన్నవాడు పన్నులు కడతాడు, అన్నీ కడతాడు, రిపేర్లు చేస్తాడు, మీరు ఏమి చేయక్కర్లేదు.

చివరకు అది వాడికి ఉండదు, మీకు ఉండదు. అది నిజంగా వాడు పట్టుకుపోయేది అయితే మీకు లేదని మీరు బాధపడాలి.

ఒక రమణ మహర్షిలా, ఒక గొప్ప జ్ఞానిలా, ఒక శంకరాచార్యుల వారిలా, పత్రి గారిలా జీవించండి. ఎంత అద్భుతమైన జాగ్రత్త పంచకమండి! ఎంత ఆలోచించాలండి! ఆలోచించకుండా తప్పులూ, పాపాలూ చేస్తే మీ

జన్మలు పెంచుకోవడమే దుఃఖం పెంచుకోవడమే.

ఇది అర్థం చేసుకుంటే జ్ఞానాన్ని పెంచుకుంటారు, మోక్షాన్ని పొందుతారు. ఆ పరబ్రహ్మ ఈ జగత్తు అనే నాటకాన్ని ఆడిస్తున్నాడు. అందుకే ఆయన్ని జగన్నాటక సూత్రధారుడు అన్నారు. అందులో మీరు పాత్రధారులు. అందుచేత మీరు ఈ మాయా ప్రపంచంలో ఉన్నారని తెలుసుకోండి. ఒక నాటకంలో పాత్ర పోషిస్తున్నారు అని మర్చిపోవద్దు. ఇదే శంకరాచార్యుల వారి భోధ!

ఎందుచేతనంటే అందరూ ఆత్మలే! ఆత్మలైన అందరూ తమ లక్ష్య సాధనకు, కొన్ని అనుభవాలు పొంది, పాఠాలు నేర్చుకోవడానికి, ఆ పాఠాల ద్వారా జ్ఞానం పెంచుకోవడానికి భూమి మీదకు వచ్చి రకరకాల జన్మలు తీసుకుంటారు. స్త్రీగా, పురుషుడుగా, ధనవంతుడుగా, పేదవాడిగా, కలెక్టరుగా, జవానుగా, రైతుగా, కూలివాడిగా, అడుక్కునేవాడిగా రకరకాల జన్మలు తీసుకుంటారు. కానీ ఎవ్వరూ ఇవేమీ కాదు అందరూ ఆత్మలే! రకరకాల లోకాల నుంచి అనుభవాలు పొందటానికి భూమి మీదకు వస్తారు. ఆ పాత్ర పోషించిన తరువాత మరల దేహం వదిలేసి ఎవరి అర్హతను బట్టి వారు వారి లోకాలకు వెళ్ళిపోతారు. తరువాత ఒకరికి ఒకరికి సంబంధం వుండదు.

మరల జన్మ తీసుకున్నప్పుడు ఎవరి పాత్రను బట్టి వారు రకరకాల ప్రదేశాలలో, మతాలలో, కులాలలో రకరకాల జన్మలు తీసుకుంటారు. అందుచేత చెప్పండి ఎవరు ఎవరికి ఏమవుతారు? పాత్రలన్నీ మారిపోతాయి. ఒకరికి, ఒకరికి సంబంధం వుండదు.

అందుకే శంకరాచార్యుల వారు తల్లి, తండ్రి, బంధువులు సోదరులు అన్నవి ఏవీ లేవు నాయనా వారి కోసం తప్పులు, పాపాలు చేయకు, జాగ్రత్తగా వుండు అని హెచ్చరించారు. అలాగే ఇల్లు, డబ్బు అన్నీ కూడా శరీరం వదలగానే ఏవీ వుండవు, వాటి కోసం అధర్మంగా వ్యవహరించకు. జాగ్రత్తగా వుండు అని హెచ్చరించారు శంకరాచార్యుల వారు.

# “రెండవ బోధ”

**“జన్మ దుఃఖం, జరా దుఃఖం, జాయా దుఃఖం,**
**పునః పునః సంసార సాగరం దుఃఖం,**
**తస్మాత్ జాగ్రత జాగ్రత”**

తాత్పర్యం: ఈ జన్మ, వృద్ధాప్యము, భార్య, భర్త, సంసారము ఇవన్నీ దుఃఖ భరితాలు. ఇవి మళ్ళీ మళ్ళీ వస్తూనే ఉంటాయి. అందుచేత ఓ.. మానవులారా జాగ్రత్తగా ఉండండి అని శంకరాచార్యుల వారు హెచ్చరిస్తున్నారు.

ఎందుచేతనంటే మానవులు అల్ప భోగాలకు ఆకర్షితులై జీవితంలో పొందుతున్న అనంత దుఃఖాలు గుర్తించలేకపోతున్నారు. అందుకే శంకరాచార్యుల వారు నాయనా ఈ జన్మే దుఃఖం. జన్మే కాదు భార్య, భర్త వీరి వల్ల కూడా నువ్వు దుఃఖం అనుభవించవలసి వస్తుంది. పిల్లలు నీ మాట వింటూ, నువ్వు చెప్పినట్టు చేస్తూ ఉంటే బాల్యంలో బాగానే అనిపిస్తుంది. కానీ వారు పెద్దవారయ్యాక అంటే గెడ్డాలు వచ్చాక వారి వల్ల కూడా దుఃఖమే అని అంటున్నారు.

ఈ జన్మే కాదు నువ్వు ఎన్ని జన్మలు తీసుకున్నా ఇలాంటి దుఃఖాలు మళ్ళీ మళ్ళీ వస్తూనే ఉంటాయి. అందుచేత మానవులారా జాగ్రత్తగా ఉండండి అని శంకరాచార్యుల వారు హెచ్చరిస్తున్నారు. ఎందుకు ఇలాంటి జన్మ? జన్మ లేకుండా చేసుకునే ప్రయత్నం చేయండి, దానికి తగ్గ కృషి చేయండి, సద్గురువులను ఆశ్రయించి శ్రద్ధగా వారిని అనుసరించండి, జన్మలేని స్థితి పొందండి.

అసలు జన్మ ఎలా దుఃఖం అవుతుంది? తల్లి గర్భంలో మీరు ప్రవేశించినప్పటి నుంచి తల్లి గర్భంలో నుంచి బయట పడేదాకా ఎంత నరకం అనుభవిస్తారో గర్భంలో ఉన్న వాళ్ళకి తెలుస్తుంది. జన్మించిన తర్వాత కూడా తల్లి అవసరాలు చూడకపోతే ఆ బిడ్డ ఎంతో రోధిస్తుంది.

ఆ చంటి పిల్లకి ఒక దోమ కుడుతూ ఉంటే ఆ పిల్ల గోక్కోగలదా? చెప్పగలదా? రోధించడం తప్ప ఇంకేం చేయలేదు. ఆకలి వేస్తే ఆకలి బాధ

తట్టుకోలేక రోధించడం తప్ప ఏమి చేయగలదు? అందుచేత జన్మ అన్నది దుఃఖమే అని శంకరాచార్యుల వారు బోధించడం జరిగింది.

యవ్వన దశ వచ్చిన తర్వాత వివాహం చేసుకోకపోతే ఒక బాధ, చేసుకుంటే ఇంకో రకమైన బాధ. చేసుకోకపోతే కామ బాధ, చేసుకుంటే భాగస్వామితో బాధ. ఎక్కడ చూసినా ఈ రెండు రకాల బాధితులే కనిపిస్తారు. భర్త బాధితులు, భార్య బాధితులు. మన చుట్టూ ఎంతోమంది భార్యా, భర్తలు గొడవలు పడి దూరంగా ఉంటున్నారు.

కొంతమంది విడాకులు కూడా తీసుకుంటున్నారు, కొంతమంది గతి లేక కలిసి ఉంటున్నారు కానీ ఇష్టపడి ఎవరు కలిసి ఉండట్లేదు. ఇంకా చాలా మంది అభిప్రాయం ఏమిటంటే? ఇంకొకడిని చేసుకున్నా వాడు మట్టుకు ఎలా ఉంటాడో! ఎందుకు వచ్చిన గొడవ, వీడితోటే పడితే పోల అనే అభిప్రాయంతో సర్దుకునే వాళ్ళు ఎంతోమంది ఉన్నారు. అందుకే ఆయన జాయా దుఃఖం అన్నారు.

అలాగే జరా దుఃఖం అంటే వృద్ధాప్యంలో కూడా దుఃఖమే! యూట్యూబ్‌లో ఒకాయన యొక్క అనుభవాలు చెప్పాడు. ముగ్గురు పిల్లలు ఉన్నారట. ఏమి చేస్తున్నారంటే? ఒకడు అమెరికాలో, రెండో వాడు ఆస్ట్రేలియాలో, మూడోవాడు యూకే లో ఉన్నారట. ఎలా ఉంది వాళ్ళ పరిస్థితి? అంటే బ్రహ్మాండంగా ఉంది అన్నాడు. మరి నువ్వు ఎక్కడ ఉంటున్నావయ్యా అంటే? నేను ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉన్నాను అన్నాడు. ఎంత నవ్వు వచ్చిందో నాకు.

పిల్లలు ఇంతంత గొప్ప పొజిషన్లో ఉండి, అంతంత సంపాదిస్తూ వున్న ఈయన ఓల్డ్ ఏజ్ హోమ్లో ఉన్నాడు. వాడు ఆ దుఃఖాన్ని కప్పిపెట్టి తృప్తి పడడానికి పిల్లల గొప్పతనం చెప్పుకుంటున్నాడు. పిల్లలతో ఉండే తల్లిదండ్రుల పరిస్థితి ఎంత దారుణాతి దారుణంగా ఉంటుందో చూసుకోండి.

ఒకసారి నేను పిరమిడ్ పార్టీ క్యాన్వాసింగ్‌కి చిన్ననాటి నుంచి పరిచయం ఉన్నటువంటి మాకు దగ్గరలో వుండే ఒక పల్లెటూరు వెళ్ళాను. నాకు చిన్నప్పుడు పరిచయమైనోళ్ళు ఎంతో మంది మంచాల మీద ఉన్నారు.

చిన్న ఇల్లు ఏం చేస్తారు? ఆ బయట వరండాలోనే మంచం మీద పడుకున్నారు. పిల్లలు ఏదైనా చిన్న ముద్ద పెడితే తినాలి అంతే. ఆ పిల్లల్ని వీళ్ళు ఎంతో ప్రేమగా పెంచారు కాని ఆ ప్రాణం నిలబెట్టుకోవడానికి ఇప్పుడు పిల్లల దయా దాక్షిణ్యాల మీద బతకాల్సి వస్తుంది.

అలాంటి వాళ్ళ బాధలు తొలగించడానికి ప్రభుత్వం వాళ్ళకి పెన్షన్స్ ఇస్తుంది. వాళ్ళు అలా తీసుకుని, ఇలా తీసుకొచ్చి ఆ పిల్లలకి ఇవ్వాల్సిందే. ఆ పెన్షన్ పట్టుకొచ్చి వాళ్ళకి ఇవ్వకపోతే ఆ తిండి కూడా పెట్టరు అంత దారుణమైన పరిస్థితి. ఈ వృద్ధుల యొక్క పరిస్థితి అంత ధారుణాతి ధారుణంగా ఉంటుంది. వృద్ధాప్యం అంటే అంత తేలిక కాదు.

ఎంత ధనం ఉండనివ్వండి వృద్ధాప్యంలో ఎవరో ఒకరి సహాయం లేకపోతే జీవించడం చాలా కష్టం. ఒక స్థాయిలో లేచి నడవడం కూడా కష్టమే. సహాయం చేసి బాత్ రూమ్లోకి పంపించినా కూడా అక్కడ పడిపోయి ఎముకలు విరగొట్టుకున్న వాళ్ళు ఎంతోమంది ఉన్నారు. మామూలుగా పడితే ఏదైనా దెబ్బ తగలొచ్చు. ఎముకల్లో పట్టంతా పోయి ముసలితనం వచ్చాక కింద పడ్డాడా? ముక్క ముక్కలు అయిపోతుంది.

ముసలితనం అంటే గాజు గ్లాసు లాంటిది. ఏమవుతుందో ఒకసారి పైనుంచి కింద పడేసి చూడండి. వీడు అలా పడ్డాడంటే వీడి బ్రతుకూ ముక్క ముక్కలే. ఈ ముక్కలన్నీ అతికించాలంటే ఆ డాక్టర్లు చస్తారు. వయసులో ఉంటే గమ్మున అతుక్కుంటాయండి ఇప్పుడు ఏం అతుక్కుంటాయి? అంటారు డాక్టర్లు. రాడ్లు వేసి ఏదో అలా కట్టుకడతారు, అవి ఆరు మాసాలైనా అతుక్కొవు.

అందరూ అనుకుంటారు, ఎప్పుడూ ఇలాగే ఉంటామని. అబ్బా ఎంత హాయిగా ఉంది లైఫ్, ఎంత ఎంజాయ్ చేస్తున్నాం, మాకు ఏ లోటు లేదు అనుకుంటారు, జీవితం వైభవంగా ఉంది అనుకుంటారు, కానీ ఏదో ఒక సందర్భంలో ఏదో ఒక రకమైన రోగం రావచ్చు, యాక్సిడెంట్‌కావచ్చు, ప్రస్తుతం ప్రపంచంలో వస్తున్నటువంటి ప్రకృతి వైపరీత్యాలు కావచ్చు, జీవితం అనుకోని విధంగా మారిపోయి, అంతులేని దుఃఖం కలుగుతుంది. అందుకే శంకరాచార్యుల వారు చెప్పారు కదా! పునః పునః అన్నారు అంటే మళ్ళీ

మళ్ళీ ఇలాంటి జీవితమే వస్తుంది అని. అందుచేత మానవులారా తెలుసుకోండి! జన్మ దుఃఖం, జరా దుఃఖం, జాయా దుఃఖం, వ్యాధి దుఃఖం. జాగ్రత్త, జాగ్రత్త జన్మ లేకుండా చేసుకోండి అని శంకరాచార్యుల వారు హెచ్చరిస్తున్నారు.

చాలామంది వ్యాధుల వల్ల కూడా ఎంతో నరకం అనుభవిస్తూ ఉంటారు. అంతేకాదు మరణం కూడా దుఃఖమే. కరోనా వచ్చిందంటే ఎంత భయపడతారు, యుద్ధం వచ్చిందంటే ఎంత భయపడతారు, అమెరికాలో అపరకోటీశ్వరులు ఉండేటువంటి ఏరియాలో భూకంపం వచ్చి ఆ ఏరియా అంతా సర్వనాశనం అయిపోయింది. పెద్ద పెద్ద సినిమా యాక్టర్ల ఆస్తులు ఏమైపోయాయో తెలీదు.

అందుకే జాగ్రత్త నాయనా వీటిలో మునిగిపోకు. మళ్ళీ మళ్ళీ జన్మలు లేకుండా చేసుకునే ప్రయత్నం చెయ్యి అంటున్నారు శంకరాచార్యుల వారు. అంతే కాదు అవే కాకుండా ఈతి బాధలు కూడా ఉన్నాయి.

1) ఉదయం మలమూత్ర బాధ, 2) మధ్యాహ్నం ఆకలి బాధ

3) సాయంత్రం కామ బాధ, 4) రాత్రి నిద్ర బాధ

**1) ఉదయం మలమూత్ర బాధ:**

అంటే చూడండి ఇంట్లో ఒకటే టాయిలెట్ వుంటుంది, ఐదుగురు వుంటారు. ముగ్గురికి ఒకేసారి వెళ్ళవలసి వస్తుంది. ఎంత ఇబ్బంది పడతారో ఒకసారి ఆలోచించండి! అలాగే ఏ బస్సులోనో ప్రయాణం చేస్తూ ఉంటారు. రాత్రి వేళలోనో! లేకపోతే తెల్లవారేసరికి వెళ్ళాలనుకుంటారు. కానీ వాడు బస్ ఆపడు, అప్పుడు వారి పరిస్థితి ఎలా ఉంటుందో చూడండి!

వాడు కోటీశ్వరుడే ఇంటి దగ్గర అన్ని సౌకర్యాలు ఉన్నాయి. కానీ ఏం చేస్తాడు ఆ బస్సు ఆపకపోతే నరకం అనుభవిస్తాడు. అంతకుముందు ఎన్ని స్వర్గాలు అనుభవించినా అప్పుడు నరకం అనుభవిస్తాడు. ఇలా మీరు గమనిస్తే ఈ మలమూత్ర బాధ అన్నది జన్మ ఉంటే ఎవ్వరికైనా ఉంటుంది.

**2) మధ్యాహ్నం ఆకలి బాధ:**

అంటే ఉదయం పడవలసిన బ్రేక్‌ఫాస్ట్ పడకపోతే కాస్త ఆలస్యం అయ్యే కొద్దీ ఆ ఆకలిని భరించలేరు. మరి నిజంగా కొంతమంది జీవితాలు

ఎలా ఉంటాయంటే? తినడానికి తిండి దొరకని వాళ్ళు కూడా ఉంటారు. సమయానికి తినడానికి ఏమీ దొరక్కపోతే ఆ ఆకలి బాధ సామాన్యమైనది కాదు. ఇంకా కొంతమంది పిల్లలు ఆకలి బాధ భరించలేక దొంగతనం కూడా చేస్తారు. మధ్యాహ్నం ఆకలి బాధ అంటే జఠరాగ్ని ప్రజ్వరిల్లినప్పుడు అనుభవించే బాధ వర్ణనాతీతం.

**3) సాయంత్రం కామ బాధ :**

సాయంత్రం కామ బాధ అంటే కోరికలు. స్త్రీ అయినా పురుషుడైనా తప్పదు ఆ కామాగ్ని ప్రజ్వరిల్లుతూ ఉంటుంది. కొంతమంది ఉద్యోగాల కోసం దూరం వెళ్ళిపోతూ ఉంటారు. వాడు అక్కడ బాధపడుతూ ఉంటాడు, వాడి భార్య ఇక్కడ బాధపడుతూ ఉంటుంది. కొంతమంది మిలిటరీలో చేరిపోతారు, వాళ్ళు అక్కడ బాధపడతారు, వీళ్ళు ఇక్కడ బాధపడతారు. ఇలా రకరకాలుగా బాధపడేవాళ్ళు ఉన్నారు. కొంతమందికి భార్య దూరమై, కొంతమందికి భర్త దూరమై నిజంగా ఆ నరకం అనుభవించలేరు. అందుచేత ఎవరికైనా కూడా జీవితంలో కామ బాధ తప్పదు.

**4) అలాగే రాత్రి నిద్ర బాధ** :

కొంతమందికి సమస్యలు ఎక్కువగా వుంటాయి. అవి వున్న వాళ్ళకి రాత్రి నిద్ర పట్టదు. ఆ నిద్ర పోతే పొందే రిలాక్సేషన్, నిద్ర పోకపోతే రాదు. నిద్రపోవాలనుకుంటారు కాని నిద్ర పట్టదు. నాకు నిద్ర పట్టట్లేదు ఏమి చేయమంటారు? అంటూ ఉంటారు. డాక్టర్ల దగ్గరికి వెళ్తే నిద్ర మాత్రలు ఇస్తారు. అవి వేసుకున్న కాసేపు నిద్ర పోయినట్టుగా ఉంటుంది, కానీ అది నిద్ర కాదు మత్తులోకి జారుకుంటారు, మత్తు వదిలితే మళ్ళీ మామూలే.

జన్మ ఉంటే ఇలాంటి ఈతి బాధలన్నీ ఉంటాయి కనుక మానవులారా తస్మాత్ జాగ్రత్త అని చెప్తున్నారు శంకరాచార్యులు వారు.

# "మూడవ బోధ"

**"కామః క్రోధశ్చ లోభశ్చ దేహే తిష్టతి తస్కరాః**
**జ్ఞాన రత్నాపహారాయ తస్మాత్ జాగ్రత జాగ్రత!"**

తాత్పర్యం: మనలోని జ్ఞాన మనెడి విలువైన రత్నాలను దొంగిలించ టానికి మన దేహములోనే కామము, క్రోధము, లోభము మొదలైన అరిషడ్ వర్గాలనే దొంగలు దాగి వున్నారు. అందుచేత మానవులారా జాగ్రత్తగా ఉండండి అని చెబుతున్నారు.

అరిషడ్ వర్గాలు అంటే కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాశ్చర్యాలు మానవునిలోని జ్ఞానాన్ని దొంగలించడానికి దాగి ఉన్న ఆరుగురు దొంగలు అంటున్నారు. అందుకే పత్రి గారు మానవునికి త్రివిధ దుఃఖాలు ఉన్నాయని చెప్పారు. అవి ఈ మానవుల్ని ఎంతో బాధిస్తాయి అన్నారు. ఏమిటా మూడు రకాల దుఃఖాలు?

1) ఆధ్యాత్మిక దుఃఖం
2) ఆది భౌతిక దుఃఖం
3) ఆది దైవిక దుఃఖం

## 1) ఆధ్యాత్మిక దుఃఖము

ఆధ్యాత్మిక దుఃఖం అంటే ఈ అరిషడ్వర్గాలు వల్ల కలిగే దుఃఖం. అరిషడ్వర్గాలు అంటే కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాశ్చర్యాలు. ఈ అరిషడ్వర్గాల వల్లే 90% ఏ మానవుడికైనా దుఃఖం కలుగుతూ ఉంటుంది అని పత్రిగారు చెప్పడం జరిగింది.

**1) కామం:-** కామము అంటే కోరిక. మానవుడికి ఎన్నో రకాల కోరికలు ఉంటాయి. సంసార పరమైన, ఆర్థిక పరమైన, కుటుంబ పరమైన, చదువుకి సంబంధించిన, వృత్తికి సంబంధించిన ఎన్నో రకాల కోరికలు ఉంటాయి. ఆ కోరికలు నెరవేరకపోతే ఎంతో దుఃఖం కలుగుతుంది. కోరికలకు మీరు బానిస అయితే మీ జీవితం దుఃఖమయం అవుతుంది. కానీ కోరికలు మనసుకు సంబంధించినవి.

అందుచేత మనసు మీ అదుపులో ఉంటే కోరికలు మీ అదుపులో ఉంటాయి. కోరికలను జయించాలి అంటే ముందు మనసుని జయించండి, మనసును జయించకుండా మీరు కోరికల్ని జయించలేరు. మనసుని జయించే మార్గమే ఇప్పుడు పత్రి గారు మనకు అందించిన "శ్వాస మీద ధ్యాస" ధ్యానం. ఈ ధ్యానం తీవ్రంగా చేసినప్పుడు మనసు అదుపులోకి వస్తుంది.

మనసు అదుపులోకి రావడము అంటే మీరు ధ్యానంలో కూర్చున్న ఐదు నిమిషాల్లో ఆలోచనలు ఆగిపోవాలి. అప్పుడు మీ మనసు మీ అదుపులో ఉన్నట్లు లెక్క. అప్పుడు మీరు అరిషడ్ వర్గాలన్నిటిని జయించిన వారు అవుతారు, అవన్నీ మీ అదుపులోకి వస్తాయి. అలా అదుపులోకి వచ్చినప్పుడు 90 శాతం దుఃఖాలని మీరు అధిగమించిన వారు అవుతారు.

అందుకే నేను పదేపదే భీమవరం రమ్మని చెపుతాను. రెండుసార్లు వచ్చాం, మూడుసార్లు వచ్చాం అంటూ ఉంటారు. మీరు 30 సార్లు వచ్చినా మనసుని అదుపులో ఉంచుకోలేకపోతే మీరు చేసిన ధ్యానం దండగే. మీ అరిషడ్వర్గాలన్నీ మీ అదుపులో ఉన్నాయా? లేదా? అని పరీక్షించుకోండి.

మనసు మీద పట్టు లేకపోతే, అసలు మీ జీవితం మీదే మీకు పట్టు ఉండదు. అందుకే అంటారు **"ప్రపంచాన్ని జయించిన వాడి కంటే మనసును జయించిన వాడు గొప్పవాడు"** అంటారు. ఆ మనసును జయించగలిగే మార్గమే **"శ్వాస మీద ధ్యాస"** ధ్యానం.

**2) క్రోధం:-** అంటే కోపం. ఈ కోపం వల్ల అనవసరమైన సందర్భాల్లో కూడా ఉత్తినే కోపం తెచ్చుకొని గొడవలు పడతారు. నిజంగా అక్కడ అవసరం ఉంటే కోపగించుకున్నా అర్థం ఉంటుంది. అస్తమాను భర్త భార్య మీద కోపగించుకుంటే భార్యకి భర్త మీద ఉన్న గౌరవం పోతుంది. భార్యకి భర్త అంటే గౌరవం ఉంటేనే ఆ భర్తకి ఏదైనా ఉపయోగం. వాడు మనసుని అదుపు చేసుకోలేక చీటికి, మాటికి కోపగించుకుంటే వాడికి విలువ కూడా ఇవ్వదు. కొన్నాళ్ళకి భర్త కిందే చూడదు. అప్పుడు ఎంత నష్టపోతాడు చెప్పండి! ఇదంతా క్రోధం వల్లే.

అలాగే కొంతమంది పిల్లల్ని కోపగించుకుంటారు. ఈవిడ అస్తమాను కోపగించుకుంటూ ఉంటే అంతకుముందు పాలిచ్చి పెంచి పోషించిందని ఎంతో గౌరవం చూపించిన పిల్లలే తల్లి అన్న గౌరవం కూడా ఇవ్వరు. అరిషడ్వర్గాలు అదుపులో లేకపోవడం వల్ల చిన్న విషయానికి కూడా వారి మీద విపరీతంగా కోపగించుకోవడం, దండించడం లాంటివి చేయడం వల్ల ఆ తల్లి మీద ఉన్న గౌరవం పోగొట్టుకుంటుంది. దేని వల్ల అంటే? ఈ క్రోధం వల్ల. అందుచేత క్రోధాన్ని కూడా అదుపు చేసుకోవాలి.

**3) లోభం:–** అంటే పిసినారితనం. ఏ విషయంలో మీరు లోభాన్ని పాటించాలి? ఏ విషయంలో మీరు లోభాన్ని వదలాలి? అన్నది మీకు తెలియాలి. అజ్ఞానంలో ఉన్నవాళ్ళు లాభం కలిగించే విషయంలో ఈ లోభాన్ని అంటే పిసినారితనాన్ని ప్రదర్శిస్తారు. అనవసరమైన చోట భారీగా ఖర్చు పెడతారు. అందుచేత బుద్ధిని పెంచుకోండి, కాస్త జ్ఞానాన్ని సంపాదించుకోండి. ఆత్మజ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు కొనడంలో పిసినారితనం చూపించకండి, విలాసాలకు ఖర్చు పెట్టే విషయంలో లోభం చూపించండి.

హాస్పిటల్‌కి వెళ్తే ఎన్నో వేలు ఖర్చు పెడతారు, పుస్తకాలకి వందలు ఖర్చు పెట్టలేరా? చాలామంది పుస్తకాలు వృధా అనుకుంటారు. కానీ జ్ఞానపరమైన విషయాల్లో మీరు ఎప్పుడూ కక్కుర్తి పడొద్దు! అన్ని రకాల పుస్తకాలు సమకూర్చుకోండి, మిగతా విషయాల్లో పొదుపు పాటించండి, జ్ఞానపరమైన విషయాల్లో లోభం పాటించకండి.

అలాగే భీమవరం రావడానికి కూడా కొంతమంది రానూ పోనూ చార్జీలకి కూడా కక్కుర్తి పడతారు. కానీ జ్ఞానం విషయంలో లోభం ప్రదర్శిస్తే మీరు పొందే నష్టం మీకు తెలియదు. అందుచేత లోభాన్ని కూడా అదుపులో వుంచుకోవాలి.

**4) మోహం:–** అంటే వ్యామోహం. ప్రక్కవాళ్ళ ఇంట్లో ఏది చూస్తే అది వీళ్ళకి ఉండాలి అనుకుంటారు. వ్యామోహం ఉన్నవాళ్ళు అది పొందేదాకా నిద్రపోరు. అవసరమా? కాదా? అని కూడా చూడరు. అది మా ఇంట్లో కూడా ఉండాలి

అనుకుంటారు. మనసు అదుపులో వుంటే, ఎవరికి వుంటే నాకేంటి? వాడి కర్మ వాడు అనుభవిస్తాడు. నాకెందుకు? నాకు కావలసినవన్నీ ఉన్నాయి. నాకు ఏ లోటు లేదు అనుకుంటారు. లేకపోతే వాటి కోసం ఆర్థిక ఇబ్బందులలో కూడా పడవచ్చు.

**5) మదం:-** అంటే నాకు అది ఉంది, ఇది ఉంది అనే గర్వం. ఒక్కసారి ఆలోచించండి! ఒక చిన్న ఇల్లు కట్టినవాడు, ఒక బైక్ కొన్నవాడు, ఒక కారు కొన్నవాడు, ఒక పెద్ద ఉద్యోగం వచ్చినవాడు ఎంతో గర్వంగా ఫీల్ అవుతారు. ప్రతి చిన్నదానికి గర్వం. వశిష్టుల వారు చెప్తారు కదా అష్టమదాలు అని. రకరకాల గర్వాలు ఉంటాయి. గర్వంతో చేయకూడని పని చేస్తారు. అవి ఉన్నాయి, ఇవి ఉన్నాయని చూసుకని ఫీల్ అయ్యేది మనసే. అందుకే మనసు అదుపులో పెట్టుకోవాలి అంటారు.

**6) మాశ్చర్యం:-** అంటే అసూయ. నీకంటే ఇతరులకు ఎవ్వరికి? ఏది? ఎక్కువ ఉన్నా వారి మీద అసూయ పడుతూ ఉంటారు. ఇది కూడా మనసు అదుపులో లేకే. ఇది కూడా దుఃఖం కలిగించే పనే. మనకంటే ఎంతో మంది ఎన్నో రంగాల్లో ఎక్కువగా ఉంటారు. వాడి స్థాయి ప్రకారం వాడు ఉంటాడు, నీ స్థాయి ప్రకారం నువ్వు ఉండు. వాడికి ఉన్నాయని నువ్వు ఎందుకు ఏడుస్తావు? నీ స్థితిని పెంచుకోవడానికి ప్రయత్నం చెయ్యి. ప్రక్కవాడి గొడవ నీకు అనవసరం.

మన సంస్థలో కూడా ఇది బాగా ఎక్కువైంది. వాడి సమావేశాలకి ఎక్కువ మంది వస్తున్నారు. నా సమావేశాలకి ఎక్కువమంది రావట్లేదని ప్రక్క వాడితో పోల్చుకుంటారు. నీ పని నువ్వు చూసుకో, నీ అవకాశాలు ఉపయోగించుకో, నువ్వు ఎంత చేయగలవో అంత చెయ్యి, ఎంత కష్టపడగలవో అంత కష్టపడు, ఒకళ్ళతో నీకు సంబంధం ఏమిటి?

పత్రిగారే చెప్పారు జనమంతా ఎన్నో రకాల ఆత్మ స్థితుల్లో ఉంటారు. నువ్వు నీ ఆత్మ స్థితి పెంచుకో, జ్ఞానాన్ని పెంచుకో, బుద్ధిని బాగా పెంచుకో, నువ్వు గొప్పవాడివి అవుతావు. ఒకడిని చూసి నువ్వు అసూయ పడవల్సిన

పనేమి లేదు అంటారు. జీవితంలో కలిగే దుఃఖాలకి 90% ఈ అరిషడ్వర్గాలు అదుపు చేసుకోకపోవడమే అని పత్రీజీ అన్నారు. దీన్నే ఆధ్యాత్మిక దుఃఖం అంటారు.

## 2) ఆదిభౌతిక దుఃఖం

అంటే ఇతర ప్రాణి కోటి వలన కలిగే బాధలు. అంటే మన ప్రమేయం లేకుండా ఇతరుల అజ్ఞాన, అక్రమ చర్యల వల్ల మనకు కలిగే భౌతిక పరమైన దుఃఖాలు. ఇవి 9% వుంటాయట. ఇవి మనకి కొన్ని కొన్ని కుటుంబాల్లో కనిపిస్తూ ఉంటాయి. భర్త అజ్ఞానంలో ఉన్నా, బుద్ధి సరిగ్గా లేకపోయినా, భార్య పట్ల ప్రవర్తించవలసిన విధంగా ప్రవర్తించడు, చెయ్య కూడని పనులు చేస్తాడు అంటే చెయ్యి చేసుకోవడం లాంటివి చేసి భౌతికంగా హింసిస్తాడు.

నన్ను కూడా కొంతమంది అడిగేవాళ్ళు. నా మానాన నేను బ్రతుకుతుంటే ఇలా వచ్చి ఇబ్బంది పెడుతున్నాడు, ఏమి చేయమంటారండి? అని అడుగుతారు. వాడు మూర్ఖత్వంలో ఉన్నాడు, అలాగే ప్రవర్తిస్తాడు, ఒకడు చెప్పినా వినడు, వాడు మూర్ఖుడు. అందుకే జీవితంలో ఇలాంటి దుఃఖాలు కూడా ఉంటాయి అని చెప్పడం జరిగింది.

## 3) ఆది దైవిక దుఃఖం

అంటే ప్రకృతి సహజమైన మార్పుల వల్ల కలిగే దుఃఖం. అంటే అతివృష్టి, అనావృష్టి, అతి శీతలం, అతి ఉష్ణం మొదలైనటువంటి వాటి వల్ల కలిగే బాధలు. ఇవి 1% ఉంటాయట. అమెరికాలో చూడండి టోర్నడోస్ అని, అలాగే కొన్ని వడగళ్ళ వానలు, మంచు తుఫాన్లు, భూకంపాలు, అరణ్యాలు అంటుకుపోవడం, అగ్ని పర్వతాలు పేలడం, సునామీలు ఇలా ఎన్నో రకాలైనటువంటి ప్రకృతి లో ఉండేటువంటి మార్పుల వల్ల ప్రాంతంలో ఉన్న వాళ్ళందరికీ కూడా ఇబ్బందులు కలుగుతూ ఉంటాయి.

ఇవన్నీ మిమ్మల్ని బాధిస్తూ ఉంటాయి. అలాగే ఈ అరిషడ్వర్గాలు మీ జ్ఞానాన్ని కూడా దోచుకుంటాయి. అందుచేత మానవులారా జాగ్రత్తగా ఉండండి అన్నారు శంకరాచార్యుల వారు. అంటే ఏం చేయాలి? ?ఈ

అర్షషడ్వర్గాలు అన్నవి మనసుకు సంబంధించినవి, కాబట్టి మనసు అదుపులో ఉంచుకోవాలి. పత్రి గారు కూడా చెప్తారు అరిషడ్వర్గాలు అన్నవి లేకుండా చేసుకోవడం కాదు, వాటిని మీ అదుపులో ఉంచుకోవాలి అని.

అవి ఉండకూడదని అనుకుంటారు కాని అది తప్పు. వాటిని ఉపయోగించుకునే విధంగా ఉపయోగించుకుంటే అవి మీకు లాభం కలిగిస్తాయి అంటారు. సరైన రీతిలో నువ్వు ఉపయోగించుకోవాలి. పత్రిగారి ఆ కోపం వల్లే కడ్తాల్లో ఎన్ని వేల మంది వచ్చినా పత్రి గారు ఉన్నారంటే ఎక్కడ వాళ్ళు అక్కడ క్రమశిక్షణతో ఉండిపోతారు.

అలాంటి పబ్లిక్ సమావేశాలు మీరు చూసినట్లయితే వేల మంది వస్తే అదుపు చేయడానికి వందల మంది పోలీసు కానిస్టేబుల్స్‌ని పెట్టాల్సి వస్తుంది. కానీ ఇన్ని వేల మంది వచ్చినా వందల మంది కానిస్టేబుల్స్‌కి సరిపడా దానికంటే కూడా ఎక్కువగా ఆయన కోపం అందరినీ అదుపు చేస్తుంది.

ఒకసారి నేను కడ్తాల్ స్టాల్లో కూర్చున్నా, ఎవరో సార్ వస్తున్నారు అన్నారు. వెంటనే అందరూ అప్రమత్తం అయిపోయారు. ఆహా.. సార్ వస్తున్నారు అంటేనే అందరూ అప్రమత్తం అయిపోయారు, వస్తే ఇంకెలా ఉంటారో అనుకున్నాను. కనుక అరిషడ్వర్గాలను తొలగించుకోవడం కాదు, అదుపులో ఉంచుకుని ఎక్కడ ఉపయోగించాలో అక్కడ ఉపయోగించాలని తెలుసుకోవాలి. అందుచేత అరిషడ్ వర్గాల విషయంలో జాగ్రత్త అని శంకరాచార్యుల వారు హెచ్చరిస్తున్నారు.

# "నాల్గవ బోధ"

**"ఆశయా బధ్యతే జంతుహు, కర్మణా బహు చింతయా,**
**ఆయుక్షీణం న జానాతి తస్మాత్ జాగ్రత జాగ్రత".**

తాత్పర్యం: ఈ మనుష్యులు ఎల్లప్పుడూ ఏదో ఆశకు, కర్మకు కట్టుబడి ఏవేవో ఆలోచనలతో జీవితాలు గడుపుతున్నారు. ఆయుర్ధాయం కరిగి పోతుందన్న విషయాన్ని గమనించరు. కావున ఓ మానవులారా జాగ్రత్తగా ఉండండి అని చెబుతున్నారు శంకరాచార్యుల వారు.

మానవులు  సత్యం తెలుసుకోకపోవడం వల్ల జీవితంలో ఎంతో నష్టపోతున్నారు. ఒక రకంగా జీవితాన్నే నష్టపోతున్నారు. అందుచేత శంకరాచార్యులంతటి వారు చెప్పింది అర్థం చేసుకోవాలి. అంటే మన బుద్ధి బాగా పనిచేయాలి. అందుకే నేను ప్రతి ఒక్కరికి బుద్ధి వికసింపచేసుకోండి అంటాను. మీ బుద్ధి ఎంత బాగా పెరుగుతుందో మీ అవగాహన అంత బాగా పెరుగతుంది. మీ బుద్ధి బాగుంటే కనుక ప్రతి పదానికి లోతు అర్థాలు తెలుసుకుంటారు. మీరు ఎంత లోతుగా అర్థం చేసుకుంటే అంత బాగా ఆచరించగలుగుతారు.

ఈ మానవులు ఎప్పుడూ ఏదో ఒక ఆశకు లోనై ఉంటారు. బాగా సంపాదించాలి, బాగా సుఖంగా జీవించాలి, అందరికంటే గొప్పగా ఉండాలి, నేనే కాదు నా పిల్లలు బాగుండాలి, నా భార్య, నా భర్త, నా తల్లి, నా తండ్రి బాగుండాలి. ఇంకా మంచి ఉద్యోగం చేయాలి, మంచి వ్యాపారం చేయాలి. అదే వాళ్ళ ఆశ.

ఇటువంటి ఆశలు ఉండడం వల్ల వాటిని నెరవేర్చుకోవాలి అంటే దానికి సంబంధించినటువంటి కర్మలు చేస్తూ ఉంటారు. దానికి రకరకాల ఆలోచనలు చేస్తారు. ఎలా చేస్తే మనం అనుకున్నవి సాధించగలుగుతాం?

చేయగలుగుతాం? అని ఆలోచిస్తూ ఉంటారు.

మీరు చూడండి అమెరికాలో ఉన్నవాళ్ళు ఇండియా వెళ్ళిపోవాలని అనుకుంటారు, ఇండియాలో ఉన్నవాళ్ళు అమెరికా వెళ్ళాలనుకుంటారు. ఇండియాలో ఉన్న వాళ్ళకి ఇక్కడ నచ్చదు, అమెరికాలో ఉన్నవాళ్ళకి అక్కడ నచ్చదు, చాలా విచిత్రంగా ఉంటుంది. రకరకాలుగా ఆలోచిస్తూ జీవితం అంతమయ్యేదాకా ఇలాగే జీవిస్తూ ఉంటారు.

ఇలా రకరకాలుగా చేస్తూ ఉంటారు కానీ ఆయుర్దాయం తరిగి పోతుందనేది గమనించుకోరు అని అంటున్నారు శంకరాచార్యులు వారు. వాడికి ఇవ్వబడినటువంటి సమయం తరిగిపోతుంది అని గుర్తించకుండా ఏవేవో చేస్తూ, ఏవేవో ఆలోచిస్తూ జీవితాన్ని వృధా చేసుకుంటున్నారు.

చాలామంది పుట్టిన రోజు చాలా వేడుకగా జరుపుకుంటారు. 60 ఏళ్ళు వచ్చినా, 70 ఏళ్ళు వచ్చినా పుట్టిన రోజులు చేసుకుంటూ వుంటారు. కానీ గుర్తుంచుకోండి పుట్టిన రోజు అంటే అంతకు ముందు ఓ 30 ఏళ్ళు ఉన్నాయి. మీరు అది గడిచిపోతే 31వ పుట్టిన రోజు చేసుకుంటారు. దాని అర్థం ఏమిటంటే మీకు ఇవ్వబడిన ఆయుష్షులో ఒక సంవత్సరం గడిచిపోయింది. అంటే చావుకి ఒక సంవత్సరం దగ్గరయ్యారు అని అర్థం.

ఎవరైనా చావుకి బాధపడతారు, విపరీతమైన దుఃఖానికి లోనవుతారు. అందుకే ఏదైనా జబ్బు చేసినా చచ్చిపోతానేమో అని తెగ భయపడిపోతారు. చావుకి దగ్గరవుతూ ఉంటే ఎవరైనా సంతోషిస్తారా? వేడుక చేసుకుంటారా? ఆలోచించండి!

మీరు వృధాగా ఒక్కరోజు గడిపినా, ఒక గంట గడిపినా మీకు ఇవ్వబడినటువంటి జీవితం మీరు వృధా చేసుకున్నట్లే. మీ ఆయుష్షు తగ్గిపోయినట్టే. ప్రతి ఒక్కరికి జీవితంలో ఇన్ని శ్వాసలని ఇవ్వబడతాయి. ఆ శ్వాసలు వాడుకుంటూ ఉంటే తగ్గిపోతూ ఉంటాయి. పుట్టినరోజు అంటే

వినోదించడం కాదు, ఆలోచించండి!

నా ఆయుర్ధాయం తగ్గిపోతుంది, అసలు ఇప్పటిదాకా నేను ఏం చేశాను? ఇంకా ఏం చేయాలి? చేయవలసింది చేస్తున్నానా? లేదా? వృథా చేస్తున్నానా? సద్వినియోగం చేస్తున్నానా? అని ఇన్ని రకాలుగా ఆలోచించాలి.

పుట్టినరోజు నాడైనా ఇవన్నీ ఆలోచిస్తే అరే ఎంత వృథా చేశాను! ఇక ఉన్న జీవితమైనా సద్వినియోగం చేసుకోవాలి, పనికిరాని వన్నీ చేశాను, ఏదేదో సంపాదించి మురిసిపోయాను కానీ వీటిలో ఏ ఒక్కటీ కూడా రాదు. రాని దానికి ఎందుకు ఇంత కష్టపడి సంపాదిస్తున్నాను? అని ఆలోచించ గలగాలి.

మీరు సంపాదించడం తప్పు కాదు. సంపాదించిన దానితో... మీకూడా వచ్చే వాటిని సంపాదించుకోండి. అవసరాలు తీర్చుకోండి తప్పులేదు, ఉండడానికి సొంత ఇల్లే అక్కర్లేదు, తినడానికి పంచభక్ష పరమాన్నాలు అవసరం లేదు, కట్టుకోవడానికి పట్టుచీరే అవసరం లేదు. అవకాశం ఉంటే కారులో తిరగండి, అవకాశం లేకపోతే ఉన్నదానితో సంతృప్తి పడండి.

ముందు నువ్వు ఎవరో తెలుసుకో! నీకు కావాల్సింది ఏమిటో తెలుసుకో! నీ కూడా వచ్చేది ఏమిటో తెలుసుకో! శరీరం వదిలేక ఏవి నీకు లాభిస్తాయో తెలుసుకో! కానీ ఎప్పుడూ కూడా నా ఆయుర్ధాయం తరిగిపోతుంది అనే విషయాన్ని గుర్తు పెట్టుకో అంటున్నారు శంకరాచార్యుల వారు.

ఉన్నంతలో లోక కళ్యాణానికి ఎంత పాటుపడతారో అదే మీకూడా వచ్చేది, అదే మీ సంపాదన, అదే మీకు లాభించేది, మీ భవిష్యత్తుని తీర్చిదిద్దేది. నీ లక్ష్యానికి దగ్గర చేసేది. ఈ విషయం పత్రి గారు పరిచయం అయ్యాక మాకు అర్థమైంది. అందుకే అప్పటినుండి సమయాన్ని వృథా చేయకుండా దేనికి భయపడకుండా, ఓపిక ఉన్నంత వరకు కష్టపడుతున్నాం.

ఎన్ని వున్నా అవి కూడా రావని తెలుసుకున్నాం కనుకే మాకు ఉన్న

వనరులన్నీ కూడా వచ్చే వాటికోసం ఉపయోగిస్తున్నాం. మా మనవలు వాళ్ళ పెళ్ళిళ్ళకి లక్షలు ఖర్చు పెడుతున్నారు, కానీ మేము కళ్యాణ మండపం వేసి ఎంతోమందికి జ్ఞానాన్ని అందిస్తున్నాం.

దీపావళికి సామాన్లు ఎన్ని లక్షల ఖర్చు పెట్టి కొన్నా కాలిస్తే గంటలో అన్నీ బూడిదైపోతాయి. అలాగే లక్షలు పోసి పెళ్లికి డెకరేషన్లు చేస్తారు. అవి పెళ్లి అయిపోగానే వాటిని విప్పేస్తారు, ఒకటీ ఉండదక్కడ, కోట్లు గాలిలో కలిసి పోతున్నాయి. ఏమిటి ఉపయోగం? కాసేపు సరదా కోసం లక్షలు ఖర్చుపెట్టి అలంకరణలతో పెళ్లిళ్లు చేస్తున్నారు.

ఇలా మానవులు తనకి ఇవ్వబడినటువంటి వనరులను వృధా చేస్తున్నారు కనుకే జాగ్రత్త అంటున్నారు శంకరాచార్యుల వారు. ధనం ఉండొచ్చు, సంపాదించుకోవచ్చు, కానీ అవసరాలు చూసుకుంటూ... కూడా వచ్చే వాటిని సంపాదించుకోవాలి. అందుకే షిరిడి సాయిబాబా వారు వున్న ధనాన్ని అనుభవిస్తూ లోక కళ్యాణం కోసం ఖర్చు పెట్టు అని చెప్పారు.

అందుచేత ఆయుర్ధాయం తగ్గిపోతుందన్న విషయాన్ని గుర్తుంచు కోండి. అసలు నీకు ఆయుష్షు ఎంత కాలం ఉంది? ఉన్నా ఓపికతో ఎంతకాలం ఉంటావు? ఇంద్రియాలన్నీ ఎంత కాలం సహకరిస్తాయి? ఇవన్నీ ఆలోచించాలి! గడిచిపోయింది తిరిగి రాదు ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోండి అని శంకరాచార్యుల వారు మెల్లిగా చెప్పడం కాదు, జాగ్రత్త నాయనా జాగ్రత్త అంటూ హెచ్చరిస్తున్నారు.

# "ఐదవ బోధ"

**"సంపదః స్వప్న సంకాశః యోవనం కుసుమోపమమ్**

**విధు చంచలం ఆయుశమ్ తస్మాత్ జాగ్రత జాగ్రత"**

తాత్పర్యం: మన సంపదలన్నీ ఒక కల వంటివి, అంటే అశాశ్వతాలు. యవ్వనం పువ్వుతో సమానం. అంటే ఎప్పుడు వాడి నశిస్తుందో తెలియదు. ఆయుష్షు మెరుపు తీగ వలె చంచలమైనది. కావున ఓ మానవులారా జాగ్రత్తగా ఉండండి అంటున్నారు శంకరాచార్యులవారు.

ఏ సంపద మీద మానవుడు ఎక్కువ దృష్టి పెడతాడో అవి ఎంత ఎక్కువగా ఉంటే నేను అంత గొప్పవాడినని గర్విస్తూ ఉంటాడు. వాటిని చూసి మురిసిపోతూ ఉంటాడు. కానీ అవన్నీ ఒక కల వంటివి, అంటే అశాశ్వతం. యవ్వనం పువ్వుతో సమానం, ఎప్పుడు వాడి నశిస్తుందో తెలియదు. ఆయుష్షు మెరుపు తీగ వలె చంచలమైనది. కావున ఓ మానవులారా జాగ్రత్తగా ఉండండి అని హెచ్చరిస్తున్నారు శంకరాచార్యుల వారు.

ఆ సంపద కోసం మీ శక్తి యుక్తుల్ని వినియోగిస్తారు, ఇంకే పని చేయరు, వేటి మీదా ఆసక్తి చూపించరు. విచిత్రం ఏమిటంటే తెలియనివాడు, అజ్ఞానంలో ఉన్నవాడు పట్టించుకోలేదంటే అర్థం ఉంది. కానీ కొందరు నేను ఆత్మను, నాకు కావలసింది, లాభించేది జ్ఞానము అని తెలిసి కూడా ఆ జ్ఞాన సంపాదన మీద దృష్టి వుంచరు, ఎంతసేపు ధన సంపాదనకే ప్రాముఖ్యం ఇస్తారు.

పత్రి గారు కూడా ఏమని చెప్పారంటే ఏదైతే నువ్వు చూస్తున్నావో, ఏదైతే నీవు చేస్తున్నావో, ఏవైతే జరుగుతున్నాయో, వేటి కోసం అయితే తప్పులూ, పాపాలూ, చేయకూడని పనులు చేస్తున్నావో, వేటిని చూసుకుని మురిసిపోతున్నావో ఇవన్నీ కలలాంటివే అన్నారు.

మనకి కల కంటున్నంత సేపు నిజంగా జరుగుతున్నట్టుగానే ఉంటుంది. కలలో మీరు ఒక పెద్ద వ్యాపారస్తుడు అయినట్టు ఎంతో మందిని

పోషిస్తున్నట్టు ఎంతో సంపాదిస్తున్నట్టు అనుకుంటారు కానీ మెలుకువ రాగానే ఇండస్ట్రీ లేదు, స్టాఫ్ లేరు, సంపదా లేదు, ఏమీ ఉండవు, ఏదో సామాన్యుడిగా ఓ చిన్న ఇంట్లో ఉంటారు, ఇది కలా..! అంటారు. అలాగే ఇప్పుడు జరిగేదంతా నిజమని అనుకుంటున్నారు. కానీ చనిపోగానే మీరు సంపాదించింది కానీ, మీ వాళ్ళు కానీ, ఎవ్వరూ ఉండరు, ఏది రాదు.

ఆ కల ఉన్నంతసేపు నిజం కింద ఎలా ఉంటుందో, మెలుకువ వస్తే ఏమీ ఉండదో అలాగే ఈ జీవితం కూడా అలాంటిదే. గుర్తుపెట్టుకోండి రాత్రి నిద్ర నుంచి మేలుకోగానే తెలుస్తుంది, పగలు చనిపోతే తెలుస్తుంది.

మీకు ఈ రెండు కళ్ళు పని చేస్తున్నంతసేపు ఇప్పుడు జరుగు తున్నదంతా నిజమని అనిపిస్తుంది. మీరు కష్టపడుతున్నట్టు, అలిసిపోతున్నట్టు, రోగాలతో బాధపడుతున్నట్టు, ఒక్కోసారి ఎందుకు వచ్చింది ఈ జీవితం? అన్నట్టు, ఒక్కోసారి వచ్చిన వాటిని చూసి నా అదృష్టమని మురిసిపోతూ ఎన్నో రకాలుగా భావిస్తూ ఉంటారు. మీ మూడో కన్ను తెర్చుకుంటే ఇప్పుడు జరుగుతున్నది కూడా కలే అని అర్థమవుతుంది.

అందుకే శంకరాచార్యుల వారు ఏదైతే ఇప్పుడు ఉన్నాయో ఇవన్నీ అశాశ్వతాలే. వాటి గురించి ఎందుకు జీవితమంతా కేటాయిస్తున్నారు? శాశ్వతమైన పరమాత్మ కోసం ప్రయత్నించండి. ఆయన్ని పొందండి అని బోధిస్తున్నారు. అందుకే ఇవన్నీ తెలుసుకున్న నేను, అమ్మ ఈ ప్రాపంచికమైన వాటి కోసం ప్రయత్నించట్లేదు, మా సమయం ఉపయోగించట్లేదు.

మాకున్న ధనం కానీ, సమయం కానీ, శక్తిని కానీ, వాక్కు కానీ, ఆయుష్షు కానీ జీవిత లక్ష్యమైన ఆ పరమాత్మ కోసమే వినియోగిస్తున్నాం..

పెద్దలు చెప్పే మాటలు చద్ది మూట లాంటివని మాకు అర్థమయింది అందుకే వ్యాపారాలు వదిలేసాం, మా పిల్లల్ని, సంసారాన్ని దూరంగా పెట్టేసాం, మాకున్న పదవులు, హోదాలు వదిలేసాం. నేను కానీ, పత్రి గారు కానీ అలా వదిలేయమని అనటం లేదు, అన్నీ అనుభవించండి, కొంత సమయం అంటే నెలలో మూడు రోజులు కలలో నుంచి బయటికి రండి.

నా మొగుడు అంటారు వాడేదో మొగుడు అయినట్టు, నా పెళ్ళం అంటారు ఆవిడ వీడి పెళ్ళం అయినట్టు, నా పిల్లలు అంటారు వాళ్ళు పిల్లలైనట్టు ఎంత ఆరాటమో! వాళ్ళతో ఉండండి కానీ కొంత వాస్తవంలో జీవించండి. అప్పుడే మరుజన్మ అనుకూలమైన, అన్ని అవకాశాలు ఉన్నటువంటి జన్మ మీరు పొందుతారు. మా ఇద్దరి లాగ, పత్రిగారి లాగా జీవించగలిగే జన్మ వస్తుంది. ఇప్పుడు కొంతైనా ప్రయత్నించకుండా ఎలా వస్తుంది?

ఎంతసేపు ఉన్నవి చూసి బాధపడుతూ ఉంటారు. నేను స్త్రీ అయిపోయాను అని కొంతమంది, నాకు ధనం లేదు పేదవాడిని అని కొంతమంది, నాకు అన్నీ కష్టాలే అని ఇంకొంతమంది, ఏమిటో నా పిల్లలు సహకరించట్లేదని ఇంకొంతమంది, ఏడవడానికే జన్మ అంతా సరిపోతుంది. ఏడుస్తారు గానీ వాస్తవం తెలుసుకోరు! కొంతైనా ఈ జ్ఞానం పొందే ప్రయత్నం చేయరు! ఈ ఊబిలో నుంచి బయట పడడానికి ప్రయత్నించరు! ఇంకా ఇంకా ఊబిలో కూరుపోతారా? ఎంత తెలివి తక్కువ వాళ్ళండి.

ఈ జరుగుతున్న జీవితం కల అని తెలుసుకుని అలా జీవించిన వాడే జ్ఞాని. అలా తెలుసుకుంటే అన్నిటి మీద మమకారం వదిలేస్తారు. భర్త మీద, భార్య మీద, పిల్లల మీద, ధనం మీద వున్న మమకారం వదిలేస్తారు. వారిని వదలరు, కానీ మమకారం వదిలేస్తారు. ఇందులోకి రానివాడు, ఇవి తెలియని వాడు అనుకుంటే అర్థం ఉంది. ఈ మార్గంలోకి వచ్చి తెలుసుకున్నా ఇలాగే ప్రవర్తిస్తున్నారు అంటే ఏమనాలి వాళ్ళని.

అడిగితే మాయలో పడిపోయామండి అంటారు. మీ అజ్ఞానమే మాయ. జ్ఞానిని మాయ ఏమి చేయలేదు, మీరు మాయా ప్రభావంలో ఉంటే ఇంకా జ్ఞానం పొందలేదనే లెక్క. చాలామంది ధ్యానంలోకి వచ్చి మేము జ్ఞానులు అయిపోయాం అనుకుంటారు, జ్ఞానులైపోవడం అంటే అంత తేలికేమీ కాదు. నీ సంపదలు, భార్య, పిల్లలు, భర్త అన్ని స్వప్న తుల్యాలు కనుక జాగ్రత్త అని హెచ్చరించారు శంకరాచార్యుల వారు.

# శంకరాచార్యుల వారి మరియొక సందేశం

**క్షణం విత్తం, క్షణం చిత్తం,**

**క్షణం జీవిత మావయోః ।**

**యమస్య కరుణా నాస్తి**

**తస్మాత్ జాగ్రత। జాగ్రత ॥**

తా:- ధనము, బుద్ధి, జీవితము ఇవన్నియు క్షణ భంగురములు, మన ప్రాణాలను హరించుటకై వేచియున్న యముడు ఏ మాత్రం దయ చూపడు. కావున ఓ మానవులారా జాగ్రత్తగా వుండండి.

ఇది మీకు అర్థం అయితే సంపదల విషయంలో అవసరాలకు పరిమితం అవుతారు, ఉన్నవారిని చూసి అసూయపడరు, లేవని బాధపడరు. సంపాదించలేకపోతున్నానని దుఃఖపడరు, సంపాదించడం కోసం రకరకాల ప్రలోభాలకి గురై ఉన్నవి పోగొట్టుకోరు.

ఈ సంపదలు అశాశ్వతం అని మనకి అర్థమైతే అశాశ్వతమైన వాటికోసం ఎందుకు ఆరాటపడతారు? మీ జీవితాన్ని వృధా చేసుకుంటారు? అందుకే శంకరాచార్యుల వారు సాధనా చతుష్టయంలో మొట్టమొదటి పాయింట్ నిత్య అనిత్య వస్తు వివేకం ఉండాలి అన్నారు. అంటే ఏది నిత్యమైనది? ఏది అనిత్యమైనది? ఏది ఉండేది? ఏది ఉండనిది? ఏది శాశ్వతమైనది? ఏది అశాశ్వతమైనది? తెలుసుకుంటే అనిత్యమైనవి వదిలి అవసరాలకు పరిమితం అవుతారు.

అవసరాలకు పరిమితమైన వారు న్యాయంగా ధర్మంగా వ్యవహ రిస్తారు. అందుచేత దుఃఖానికి లోను కారు. దుఃఖం లేని వాడు శాంతిగా జీవిస్తాడు. నిత్యమైనది తెలుసుకొని దాన్ని పొందడానికి కృషి చేస్తాడు.

శంకరాచార్యుల వారు ఇంకా ఏమన్నారంటే? యవ్వనము పువ్వుతో

సమానం అన్నారు. అంటే పువ్వు ఎప్పుడు వాడి నశిస్తుందో తెలియదు. దానికి గర్వించవలసిన పని లేదు. అహంకరించవలసిన పని లేదు. అదిలేని వాడ్ని కించపరచవలసిన పని లేదు. తక్కువగా చూడవలసిన పని లేదు.

కొంచెం అందంగా స్త్రీలు, అదే మగవారైతే కాస్త కండలు తిరిగిన వాళ్ళు గర్వంగా ఫీల్ అవుతారు. మీరు ప్రత్యక్షంగా చూస్తున్నారు, మీరు చిన్నప్పుడు చూసిన సినిమాల్లో హీరోయిన్స్ ఎంతో అందంగా ఉండేవారు! మరి వాళ్ళని ఇప్పుడు చూడలేకపోతున్నాం. ఏమైపోయింది వారి అందం? ఆశ్చర్యం కలుగుతుంది.

పువ్వు  విచ్చుకున్నప్పుడు ఎంతో అందంగా ఉంటుంది. కానీ వాడి, రాలిపోయేటప్పటికి ఎలా అయిపోతుందో చూడండి. యవ్వనం కూడా అంతే అంటున్నాడు. ఎందుకు ఆయన అలా చెప్తున్నారు అంటే చాలా మంది సౌందర్య పోషణ కోసం ఎంతో సమయం కేటాయిస్తున్నారు. ఈ మధ్య మరీ ఫ్యాషన్ అయిపోయింది. బ్యూటీషియన్ లేకుండా ఫంక్షన్లు, పెళ్ళిళ్ళు జరగట్లేదు. బ్యూటీషియన్ లేకపోతే పెళ్ళి ఆగిపోయినా ఆశ్చర్యం లేదు.

10 ఏళ్ళు, 20 ఏళ్ళ క్రితం పెళ్ళికూతురు ఒక్కదానికే మేకప్పులు చేసేవారు. ఇప్పుడు  పెళ్ళికూతురి తల్లికి, పెళ్ళికూతురి చెల్లెలికి, పెళ్ళికూతురి బామ్మకి కూడా చేసేస్తున్నారు. ముహూర్తం దగ్గర పడుతూ ఉంటుంది పెళ్ళికూతురు బయటికి రాదు. ఆవిడకి ముహూర్తంతో సంబంధం లేదు. ముహూర్తం దాటిపోయినా మేకప్పే ఆవిడకి ముఖ్యం. ఆ బ్యూటీషియన్ కి వేలుకు వేలు ఖర్చు పెడుతున్నారు.

ఆ బ్యూటీషియన్ కి ఇచ్చే డబ్బులు లోక కళ్యాణానికి ఖర్చు పెట్టండి. ఇదే చెప్తున్నారు శంకరాచార్యుల వారు. ఆయన ఏమన్నారంటే ఈ యవ్వనము పువ్వు లాంటిది, అది ఎంతో కాలం ఉండదు. ఆ యవ్వనం నిలబెట్టుకోవడం కోసం విలువైన సమయాన్ని, ధనాన్ని, శక్తిని వెచ్చిస్తున్నారు గానీ ఆ సమయంలో

కొంతైనా జ్ఞానం సంపాదించుకోవడానికి వెచ్చించండి, అది నిన్ను మోక్షానికి దగ్గర చేస్తుంది అంటున్నారు.

ఓషో చరిత్ర మీరు చదివిన్నట్లయితే ఆయన చేసే పనులు చాలా నవ్వొస్తాయి. ఓషో వేసుకునే డ్రెస్సులు వాళ్ళ నాన్నకి నచ్చేవి కావంట. వాళ్లు మార్వాడీలు. వాళ్ళ డ్రెస్స్ కోడు వేరే ఉంటుంది. అవి కాకుండా ఈయన వేరేవి వేసుకుంటాడు. వాళ్ళ నాన్న చాలా సార్లు చెప్పాడు. ఎంత చెప్పినా ఓషో వినటంలేదని వాళ్ల నాన్న ఏమి చేశాడంటే? ఓషో స్నానం చేస్తుంటే ఆయన గదిలో బీరువాలో ఉన్న డ్రెస్సులు అన్నీ తీసుకుని షాపుకి పట్టుకుపోయాడు.

ఓషో బయటికి వచ్చి చూస్తే అక్కడ డ్రెస్సులు కనపడలేదు. వాళ్ళ నాన్న ఒక డ్రెస్సు పెట్టాడు అది కట్టుకోవడం ఓషోకి ఇష్టం లేదు. అందుకే కోపం వచ్చి ఏమి చేశాడంటే? అసలు డ్రెస్సు వేసుకోకుండా ఆ షాపుకు వెళ్ళిపోయాడు. వాళ్ల నాన్న నెత్తి బాదుకున్నాడు, వాళ్ళ నాన్న ఈయనకి పాఠం చెప్పడం కాదు, ఈయనే వాళ్ళ నాన్నకి పాఠం చెప్పాడు. అప్పుడు నీ చావు నువ్వు చావరా అన్నాడట.

ఇంకా ఓషో ఏమి చేసేవాడంటే? చెప్పులు కొంచెం పాతబడినా, కొద్దిగా అరిగినా కొత్తవి కొనేవాడు కాదట. గుడికో, పెద్ద పెద్ద ఫంక్షన్స్ కో జనం బాగా వస్తారు కదా? అక్కడికి వెళ్ళేవాడట. అక్కడ బాగా క్లాస్ గా ఉన్నవి ఏవో చూసుకుని వేసుకొచ్చేసేవాడట. మరి ఈయన అలా వేసుకొచ్చేస్తున్నాడు కదా! ఈయనవి ఎవరూ వేసుకుపోకుండా ఉండాలని గుడికి వెళ్ళినా, ఎక్కడికి వెళ్ళినా ఏమి చేసేవాడంటే? రెండూ ఒకచోట పెట్టకుండా ఈ మూల ఒక చెప్పు, ఆ మూల ఒక చెప్పు పెట్టేవాడట. అవి ఎంత బాగున్నా ఎవరూ ఒకటే వేసుకోరు కదా? అందుచేత అవి పోకుండా భద్రంగా ఉండేవట.

అలాగే ఒకసారి ఓషో ఒక అవధూతని కలవడానికి వెళ్ళాడు. కలిస్తే ఆయన ఎన్నాళ్ళ నుంచో స్నానం చేయలేదు. చిరిగిపోయిన బట్టలతోటి చాలా అసహ్యంగా ఉన్నారు. ఓషో అడిగాడు ఏమండి మీరు ఇంత గొప్పవాళ్ళు కదా? ఇన్ని తెలుసు కదా? మీరేంటి ఇలాంటి బట్టతోటి ఇలా ఉన్నారు? అని అడిగాడు. అప్పుడు ఆయన బాబు వీటి కోసం నేనేమి లేను, నాకు కావలసింది ఇవి కాదు, అందుచేత వాటి మీద నేనేం దృష్టి పెట్టలేదు అన్నాడట.

అప్పుడు ఓషో చెప్పాడు. మీ కోసం కాదు స్వామి మీలాంటి వారి దగ్గర నాలాంటి వారు కొంత జ్ఞానం సంపాదించాలని వస్తారు. వాళ్ళ కోసమైనా మీరు కొద్దిగా మీ డ్రెస్సు మార్చాలి అన్నాడట. అందుకే అందరి కోసం నా డ్రెస్ కోడ్ మార్చాను అన్నాడట ఓషో!

ఇంకా శంకరాచార్యుల వారు ఏమన్నారంటే ఆయుష్షు మెరుపు తీగ వలె చంచలమైనది. మెరుపు తీగ ఎప్పుడు మెరుస్తుందో తెలియదు, ఎప్పుడు ఆగిపోతుందో తెలియదు, మీ ఆయుష్షు కూడా అంతే. అందుకే ఓ మానవులారా జాగ్రత్త అంటున్నారు శంకరాచార్యుల వారు. మీ బుద్ధి బాగా వికసిస్తే అటువంటి వాళ్ళు చెప్పేవి బాగా అర్థం అవుతాయి, మీకు మీరే గ్రహిస్తారు, ఒకరు చెప్పవలసిన పని లేదు.

ఆత్మలమైన మీరు ఆత్మ లాభం కోసం దేహాన్ని తీసుకుని భూమి మీదకి వచ్చారు, ఆత్మ లాభం కోసం ఏమి చేయకపోతే, ఆత్మను పట్టించు కోకపోతే, ఆత్మ ఉన్నతికి పాటు పడకపోతే, ఆత్మను మరిచిపోతే వాళ్ళు ఆత్మహంతకులని పెద్దలు పేర్కొన్నారు.

ఎంతసేపు సంసారము, భర్త, భార్య, పిల్లలు, ధనము, భోగాలు, సరదాలు, టూర్లు అంటూ ఈ జీవితాన్ని గడిపేస్తే వాళ్ళని ఆత్మ హంతకులని పెద్దలు పేర్కొన్నారు. ఆత్మను పట్టించుకోకపోతే , ఆత్మను హత్య చేసినట్టే, ఆత్మ ఉన్నా లేనట్టే అని తెలుసుకోవాలి.

వీళ్ళు ఎంత మూర్ఖులంటే ఆ ఆత్మ వల్ల జీవిత కాలం ఎన్నో లాభాలు పొందారు, పొందుతున్నారు. పంచ ఇంద్రియాలతో ఎన్నో భోగాలు అనుభవిస్తున్నారు, సరదాలు తీర్చుకుంటున్నారు. కళ్ళతో సినిమాలు చూస్తూ ఆనందిస్తున్నారు, మంచి దృశ్యాలు చూస్తూ సరదా తీర్చుకుంటున్నారు. మరి ఈ కళ్ళు చూస్తున్నాయి అంటే దానికి కారణం ఎవరు? ఆత్మ. ఆత్మ శరీరంలో నుంచి తప్పుకుంటే ఈ కళ్ళు చూస్తాయా? అంటే చూడలేవు. అంటే ఆత్మ వల్లే మానవుడు ఈ లాభాలు పొందుతున్నాడు.

అలాగే నోటితో ప్రతి పూటా ఎన్నో రకాలు తింటున్నారు. ఎన్నో రకాల రుచులు తింటూ సంతృప్తి చెందుతున్నారు. ఉదయం తిన్నారని సాయంత్రం మానేస్తారా? మానరు. పూటపూటకి కొత్త కొత్త రుచులు కావాలి. ఈ సరదాలు, ఈ భోగాలు ఎలా తీర్చుకుంటారు? లోపల ఆత్మ ఉండడంవల్లే. ఆత్మ లేకపోతే తినగలరా? ఈ రుచులు చూడగలరా? మీరు నోట్లో పెట్టింది లోపలికి వెళ్తుందా? ఒకవేళ నోట్లో పెట్టి కూరినా అది అరుగుతుందా? అరగదు.

ఎవరి వల్ల మీకు ఈ లాభాలన్నీ కలుగుతున్నాయి? ఆత్మ వల్ల. మరి అంత లాభం కలిగించే ఆత్మ కోసం మీరు ఏం చేస్తున్నారు? అందుకే 27 రోజులు దేహానికి లాభం కలిగించండి. మూడు రోజులు భీమవరం వచ్చి ఆత్మకు లాభం కలిగించండి అని చెప్తున్నాను.

ఉదా:- ఇప్పుడు మీరు ఎవరికో ఉపకారం చేశారు, చాలా లాభం చేశారు, వాడు మిమ్మల్ని మర్చిపోయాడు. మీరు కనిపించినా ఏదో తెలియ నట్టుగా ప్రక్క నుంచి వెళ్ళిపోతాడు. అప్పుడు మీరు ఏమంటారు? విశ్వాస ఘాతకుడు అంటారు. 27 రోజులు ఆత్మ వల్ల అన్ని రకాల లాభాలు పొంది మూడు రోజులు కూడా మీరు ఆ ఆత్మను పట్టించుకోకపోతే మీరు ఎవరండి? విశ్వాస ఘాతకులు. కొంతైనా ఆత్మ మీద విశ్వాసం ఉంచండి, ఆత్మ పట్ల విశ్వాస ఘాతకుల్లా ప్రవర్తించకండి, ఆత్మను నష్టపరిస్తే మీరు నష్టపోయినట్టే.

# “శంకరాచార్యుల వారి సందేశం”

మానవులు వారి జీవితంలో జరిగే ఎన్నో సంఘటనల వల్ల విపరీతంగా బాధపడతారు. ఎందుచేతంటే వాళ్ళకి సత్యం తెలియదు. అందుకే ఆయన మానవులు బాధపడే వాటి విషయంలో ఉన్నటువంటి అసలు సత్యాన్ని బోధించారు. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.

**“యావత్కాలం భవేత్ కర్మ తావత్ తిష్టతి జంతవః**
**తస్మిన్ క్షీణే వినశ్యంతి తత్ర కా పరివేదన॥”**

తాత్పర్యం:- ప్రపంచంలో తమ కర్మ బంధము ఎంతవరకు ఉంటుందో అంతవరకే ప్రాణులు జీవిస్తాయి. ఆ కర్మ బంధం వీడిపోగానే మరణిస్తాయి. అందుచేత జనన మరణాలు రెండూ కూడా జీవుని ధర్మం అని తెలుసుకోండి. దానికి బాధపడడం, భయపడటం ఎందుకు? అందుకే జ్ఞానం లేకపోతే దుఃఖమే అంటారు పత్రి గారు.

**శ్లో॥ జాతస్య హి ధ్రువో మృత్యు ర్ధ్రువం జన్మ మృతస్య చ ।**
**తస్మా దపరిహార్యేఽర్థే న త్వం శోచితుమర్హసి ॥**

తా:-ఏలయన పుట్టిన వానికి చావు, చచ్చిన వానికి పుట్టుక తప్పదు. బ్రహ్మజ్ఞానము కలుగక మరణించిన వానికి పునర్జన్మము తప్పదు. ఇట్లు తప్పనిసరిగా జరుగు విషయమున నీవు దుఃఖింప తగదు.

జన్మిస్తాడు, మరణిస్తాడు. జన్మించడం ఎంత సహజమో, మరణించడం కూడా అంతే సహజం. సృష్టిలో ఉన్న ఏర్పాటు ఇది, తప్పనిసరిగా జరుగుతూనే ఉంటుంది. దానికి ఎందుకు ఏడుస్తావు? ఇంకా చాలామంది తాము చేయవలసిన పని ఏమిటో వదిలేసి జీవితాంతం ఏడుస్తూ కూర్చుంటారు. భార్య పోయినా, భర్త పోయినా, పిల్లలు పోయినా, బంధువులు పోయినా, బాధపడుతూ కూర్చుంటారు. వాళ్ళకి ఈ జ్ఞానం లేదు.

ప్రతి ఒక్కళ్ళు కర్మ బంధాన్ని అనుసరించే జీవిస్తూ ఉంటారు. ఈ సృష్టిలో కర్మ బంధం ఎంతవరకు ఉంటుందో అంతవరకే ప్రాణం ఉన్న ప్రతి జీవి అంటే మానవులే కాదు, జంతువులే కాదు, సమస్త ప్రాణులూ జీవిస్తాయి.

కర్మ బంధం వీడిపోగానే మరణిస్తాయి. ఈ జనన మరణాలు అన్నవి జీవించి ఉన్నవారి ధర్మం. అందుచేత బాధపడవలసిన అవసరం లేదు.

కొంతమంది ఏమంటారంటే? నా భర్త ఇప్పటిదాకా ఉన్నాడు, ఆయన వల్ల నేను ఎన్నో సౌకర్యాలు పొందాను, లాభాలు పొందాను, ఇప్పుడు ఆయన దూరం అయితే నా పరిస్థితి ఏమిటి? బాధ పడకుండా ఎలా ఉండగలను? అంటారు. ఈ మాటలు ఎవరికి వస్తాయి అంటే? అజ్ఞానంలో ఉన్నవారికి వస్తాయి.

మనం ఎవ్వరం కూడా ఈ దేహాలం కాదు. ప్రతి ఒక్కరం కూడా ఒక పూర్ణాత్మ నుంచి కానీ, మూలాత్మ నుంచి కానీ విడువడిన అంశాత్మలమే. మన లక్ష్య సాధన కోసం ఆత్మలమైన మనం ఒక శరీరంలో ప్రవేశపెట్టబడ్డాం, కర్మ చక్రంలో ప్రవేశించాం అంటే జనన మరణాల చక్రంలో ప్రవేశించాం. ఈ చావు పుట్టుకల చక్రంలో నుంచి కర్మ బంధంలో నుంచి బయట పడాలి అంటే పూర్ణాత్మ మనకు నిర్దేశించినటువంటి లక్ష్యాన్ని చేరుకోవాలి.

**శ్లో॥ ఆబ్రహ్మభువనాల్లోకాః పునరావర్తినోఽర్జున ।**
**మాముపేత్య తు కౌంతేయ పునర్జన్మ న విద్యతే ॥ (భ.గీ.8-16)**

తా:- బ్రహ్మలోక పర్యంతమూ, ఈ భౌతిక సృష్టి యొక్క లోకములు అన్నిటిలో, నీవు పునర్జన్మకు గురవుతూనే ఉంటావు, ఓ అర్జునా. నేను వుండే సత్యలోకమునకు చేరితే మరల పునర్జన్మ ఉండదు.

పూర్ణాత్మ నువ్వు కూడా పూర్ణ జ్ఞానాన్ని పొంది నేను ఉండేటువంటి సత్యలోకానికి చేరుకోవాలి అని నిర్దేశించింది. అప్పటిదాకా ఇవి తప్పవు, అందుచేత అన్నీ ఉంటాయి. చావు ఉంటుంది, పుట్టుకా ఉంటుంది. మనం కర్మలు చేస్తే వాటి ఫలితం అనుభవిస్తాం. పుణ్య కర్మలు చేస్తే భోగాలు అనుభవిస్తారు, పాప కర్మలు చేస్తే దుఃఖం అనుభవిస్తారు, ముక్తి కర్మలు చేస్తే మోక్షానికి దగ్గర అవుతారు.

అలాగే కొన్ని అనుభవాల కోసం మీ జీవితాన్ని మీరే నిర్ణయించు కుంటారు. ఆ జన్మలో ఎన్ని సంవత్సరాలు జీవించాలో? ఎంత కాలం ఉండాలో? ఎవరితో ఉండాలో? ఎంతమంది పిల్లలతో ఉండాలో? అవన్నీ

మీరే నిర్ణయించుకుంటారు. భర్తను నిర్ణయించుకోవడానికి, భార్యను నిర్ణయించుకోవడానికి, ఎక్కడ జీవించాలో? ఏ మతంలో? ఏ కులంలో? అన్నీ కూడా నిర్ణయించుకోవడానికి ప్రతి ఒక్కరికి స్వేచ్ఛ ఉంది. కానీ కర్మలు చేయడం వల్ల ఆ కర్మ బంధంలో చిక్కుకోవడం వల్ల చేసిన కర్మలను బట్టే జీవితాన్ని ఎంచుకోవాల్సి వస్తుంది.

ఒకవేళ మీరు జ్ఞానాన్ని సంపాదించుకుంటే జ్ఞానవంతులు అయితే కర్మలు తగ్గిపోతాయి. అప్పుడు మీకు ఛాయిస్ ఉంటుంది. ఎలాంటి జన్మ తీసుకోవాలి? అనేటటువంటి ఛాయిస్ ఉంటుంది. అందుకే జ్ఞానం పెంచుకోండి అని అంటాను. లేకపోతే మీరు ఎంచుకున్న కర్మలను బట్టి ఒకసారి మంచి జీవితం రావచ్చు, ఒక్కోసారి చాలా దుఃఖకరమైన జీవితం కూడా రావచ్చు, మీ చేతిలో ఉండదు.

ఎందుకు చేస్తామండి అటువంటి కర్మలు అంటే? ఎందుకు చేస్తారంటే పంచ ఇంద్రియాల వ్యామోహంలో పడి చెయ్యికూడని పనులు చేస్తారు. అవే తెచ్చుకుంటారు, దుఃఖం అనుభవిస్తారు. మీరు గత జన్మల్లో ఎవరి మీదో కోపం వచ్చి ఒకడిని చంపేశారు. అంటే అతని భార్యకి భర్త లేకుండా చేశారు. అటువంటి కర్మ చేస్తే మరు జన్మలో ఏమవుతుందంటే? ఆ భార్య యొక్క బాధ ఎలా ఉంటుందో నీకు అర్థం కావాలి కాబట్టి అలాంటి జన్మ తీసుకోవాల్సి వస్తుంది. అంటే స్త్రీగా జన్మించి యవ్వనంలో ఉండగానే భర్త పోతాడు. అందుచేత జన్మ జన్మ అంతా బాధ పడతారు. గత జన్మలో కక్ష తీర్చుకున్నామని అనుకుంటారు. కానీ అక్కడ ఇంకొకరి బాధకి మీరు కారణం అవుతున్నారు అన్న ఆలోచన ఉండదు. వాడు తప్పు చేస్తే శిక్షించడానికి ప్రకృతి ఉంది, నీకెందుకు ఆ గొడవ? ప్రకృతికి వదిలిపెట్టు. ఏదో సినిమాలో హీరోలాగా అక్కడ ఓవర్ యాక్షన్ చేస్తే దాని ఫలితం ఇక్కడ అనుభవించాలి.

అందుచేత కర్మ చేస్తే ఖచ్చితంగా దాని ఫలితం అనుభవించాలి. అలాంటి కర్మ బంధంలో చిక్కుకున్న వాళ్ళు చేసిన కర్మలను బట్టే జన్మలు తీసుకుంటారు. అందుచేత ఆ కర్మ బంధం ఎంతవరకు ఉంటుందో అంతవరకే జీవిస్తారు. కర్మ బంధం తొలగిపోతే మరణిస్తారు. ఈ జనన మరణాలు అన్నవి

జీవించి ఉన్న వారి ధర్మం. దాని గురించి ఎందుకు బాధపడతావు? నువ్వు చేసే పనులు ఎందుకు మానేస్తావు?

కనీసం ఇప్పటి నుంచైనా జాగ్రత్తపడు. తప్పులూ, పాపాలూ చేయకు. అధర్మంగా వ్యవహరించకు, సృష్టి విరుద్ధంగా ప్రవర్తించకు, జ్ఞానాన్ని పెంచుకో. పత్రి గారు, బుద్ధుడు లాంటివారు బోధించినటువంటి "శ్వాస మీద ధ్యాస" ధ్యానం చెయ్యి. తీవ్ర సాధన నువ్వు చేసినప్పుడు ఖచ్చితంగా నీకు జ్ఞానం వస్తుంది, ఇవన్నీ అర్థమవుతాయి. నువ్వు దేహం అనుకుంటున్నావు, స్త్రీ అనుకుంటున్నావు, పురుషుడు అనుకుంటున్నావు, ధనవంతుడు, పేదవాడు అనుకుంటున్నావు. కానీ ఏమీ కావు, నువ్వు ఆత్మవు.

సత్యం తెలుసుకో ఇవన్నీ ఎందుకు జరుగుతున్నాయో? అర్థం చేసుకో. ఎందుకు బాధపడతావు? బాధ పడద్దు అని శంకరాచార్య వారు చెప్పారు. అలాగే శ్రీకృష్ణ భగవానుడు కూడా చెప్పాడు కదా గతించిన వారి గురించి కానీ, గతించబోయే వారి గురించి కానీ ఎవరైతే శోకించరో వారే పండితుడు అని. **పండితుడు అంటే జ్ఞానంలో పండినవారు.**

**శ్లో॥ అశోచ్యానన్వశోచస్త్వం ప్రజ్ఞావాదాంశ్చ భాషసే ।**
**గతాసూనగతాసూంశ్చ నానుశోచంతి పండితాః ॥ (భ.గీ.2-11)**

తా:- అర్జునా! నీవు ప్రాజ్ఞతతో కూడిన మాటలు మాట్లాడుతున్నావు కానీ శోకింపకూడని వారి కోసం శోకిస్తున్నావు, చనిపోయిన వారి గురించి గానీ, బ్రతికున్న వారి గురించి గానీ, పండితులైనవారు శోకింపరు.

అందరూ ఆత్మలే, ఆత్మలకు కావలసింది జ్ఞానం దానికోసం వచ్చి ఏదేదో సంపాదించి, చేయకూడని పనులు చేసి బాధపడితే ఎవరేం చేస్తారు? ప్రపంచవ్యాప్తంగా ఎన్ని ఘోరాలు జరుగుతున్నాయి? ఎన్ని నేరాలు జరుగుతున్నాయి? ఎంత హింస జరుగుతుంది? ఆలోచించండి! దీనంతటికీ అజ్ఞానమే కారణం.

అందుచేత అజ్ఞానం తొలగించుకోండి. జ్ఞానం పొందండి, దానికి "శ్వాస మీద ధ్యాస" వుంచి ధ్యానం చేయండి.

# శంకరాచార్యుల వారి సందేశం

జ్ఞానం లేక చాలా విషయాల్లో మీరు బాధపడుతున్నారు. అందుకే సృష్టిలో ఉన్న సత్యాన్ని బోధించి మనల్ని బాధపడవద్దు అని చెప్పడం జరిగింది. మనకి ఎంత జ్ఞానం ఉంటే దుఃఖం నుంచి అంత బయట పడతాం.

**"ఋణానుబంధ రూపేణా పశుపత్ని సుతాలయః**

**ఋణక్షయే క్షయం యాంతి కాతత్ర పరివేదనా"**

తాత్పర్యం: గత జన్మ ఋణానుబంధం ఉన్నంతవరకే భార్య, భర్త, సంతానం, ఇల్లు, పశువులు ఉంటాయి. ఆ బంధం తీరగానే ఇవన్నీ నశించి పోతాయి. అందుకు బాధపడడం ఎందుకు? అంటున్నారు శంకరాచార్యుల వారు.

ఈ పట్టణాల్లో ఉండే వాళ్ళు, ఈ పశువులు  పెంచడం లాంటివి చెయ్యరు, ఏమీ ఉండవు. కానీ పూర్వకాలం ఏ రాజ్యంలో అయినా సరే పల్లెటూరు వాతావరణం ఉండేది. గోసంపద కూడా ఒక సంపదే. బాగా పూర్వకాలంలో ఏ రాజు దగ్గర పశు సంపద ఎక్కువ ఉంటుందో వారిని అంత సంపన్నులుగా లెక్కేసేవారు.

మీరు మహాభారతంలో చూడండి విరాటరాజు దగ్గర ఎన్నో పశువులు ఉండేవి. పాండవులు అక్కడ ఉన్నారని కౌరవులకు తెలిసింది. వాళ్ళని బయట పెట్టడానికి కౌరవులంతా వెళ్లి రెండు వర్గాలుగా విడిపోయి ఆ విరాట రాజు యొక్క పశువుల్ని తోలుకుపోతున్నారు. వాటిని కాపాడడానికి పాండవులు బయటికి వస్తారన్న సంగతి వాళ్ళకి తెలుసు. అలాగే అర్జునుడు వచ్చాడు.

కౌరవులను ఎదుర్కొనే శక్తి ఒక్క పాండవులకే ఉంది కానీ ఎవరికీ లేదు. విరాటరాజుకి కూడా లేదు. అర్జునుడు అజ్ఞాతవాసం అయిపోయిందని లెక్క చూసుకున్నాడు. అప్పుడు విల్లు పట్టుకొని ఆ పశువులను కాపాడడానికి

వెళ్ళాడు. అంటే పశువులను, గోవులను కూడా సంపద కింద లెక్కవేసేవారు. అందుకే ఇక్కడ అలా పేర్కొనడం జరిగింది. అలా బంధం తీరగానే ఇవన్నీ దూరమైపోతాయి. దానికి బాధపడడం ఎందుకు? అంటున్నారు.

అందుచేత ఏదైనా సరే, ఎవరికైనా సరే ఆ ఋణానుబంధం ఉన్నంతవరకే. అంటే దీని అర్థం ఇవేమీ శాశ్వతం కాదు. కానీ అందరూ ఎలా జీవిస్తున్నారు? నా పిల్లలు, నా భర్త, నా భార్య నాకు శాశ్వతం అన్నట్టుగానే జీవిస్తున్నారు. శాశ్వతం కాదు అని మీకు అర్థమయితే, ఎంతవరకు నాకు ఆ ఋణం ఉందో అంతవరకే ఉంటుంది అని అర్థం చేసుకుంటే వారు దూరమైనా దుఃఖపడరు.

శాశ్వతం అనుకున్న వీళ్ళు మీకు ఎన్నో రకాలుగా దూరమవుతారు. మీరు ఏమనుకుంటారంటే? చనిపోతేనే దూరం అవుతారు అని అనుకుంటారు. దూరం అవ్వడానికి చనిపోవడం ఒక్కటే అక్కర్లేదు. చాలా సంసారాల్లో చూడండి గొడవలు పడి దూరంగా ఉండేవాళ్ళు లేరంటారా? వేరే కాపురాలు పెట్టుకున్న వాళ్ళు లేరా? ఇంకా కొన్ని సంసారాల్లో ఒక ఇంట్లోనే ఉంటూ గొడవలు పడి నెలలు తరబడి మాట్లాడుకోకుండా చిర్రుబుర్రులాడుతూ ఉంటారు.

మళ్లీ కలిసేదాకా ఇష్టమైన వాళ్ళు కూడా ఇష్టం లేని వాళ్ళలా ఉంటారు. మరి అది దూరంగా ఉన్నట్టు కాదా? ఇంకా కొంతమంది సంపాదించడం కోసం సంవత్సరాలు తరబడి విదేశాలకో, ఇతర ప్రదేశాలకో వెళ్లి ఉండట్లేదా? దూరం అవ్వట్లేదా? అలాగే పిల్లలు కూడా విదేశాలకి వెళ్ళిపోయి సంబంధం లేకుండా జీవిస్తూ ఉండేవాళ్ళు ఎంతో మంది ఉన్నారు. మన దగ్గర ఎవరు ఉంటున్నారు?

అందుకే చెప్తున్నారు గత జన్మ ఋణానుబంధం ఉన్నంతవరకే ఈ సంతానం, భార్య, భర్త, ఇల్లు, పశువులు ఉంటాయి. ఎంతమంది ఇప్పుడు యుద్ధాల్లో, భూకంపాల్లో, సునామీల్లో, ఇల్లు కోల్పోయిన వారు లేరు? లక్షల

మంది ఉన్నారు. దానికి బాధపడడం ఎందుకు?

జ్ఞానం లేక ఎన్నో విషయాలకి బాధపడుతూ ఉంటారు. జ్ఞానము అంటే కనిపించని వాటి గురించి తెలుసుకోవడం. మీకు ఎవరికైనా గత జన్మ ఋణానుబంధం కనిపిస్తుందా? ఆ భర్త, భార్య ఎంతవరకు ఉంటారో మీకు తెలుసా? పోనీ ఎంతవరకు ఉంటారో తెలియదు, కానీ ఎప్పుడో ఒకప్పుడు దూరం అవ్వాల్సిందే అన్న విషయమైనా మీరు గ్రహిస్తే దూరమైనప్పుడు దుఃఖపడరు.

**"నువ్వు చేయవలసిన పని ఉంటే గనుక నువ్వు వెళ్ళాలనుకున్నా వెళ్ళవు. నువ్వు చేయవలసిన పని అయిపోతే ఉండాలనుకున్నా ఉండవు".** పత్రిగారి విషయంలో అదే జరిగింది. ఆయన ప్లాన్ వేసుకొచ్చారు 2095 దాకా వుంటానని. ఆయన చేసిన కృషి వల్ల అనుకున్న పని చాలా తొందరగా పూర్తి అయింది. అందుచేత తొందరగా నిష్క్రమించవలసి వచ్చింది. ఎవరైనా సరే అలాగే ఋణానుబంధం తీరిపోతే దూరమైపోతారు.

అందుకే ఇవన్నీ తాత్కాలికమైనవే. వీటితో ఎప్పుడో ఒకప్పుడు నాకు రుణం తీరిపోతుంది. అవి నాకు దూరం అవుతాయి అనే ఎరుకతో మనం జీవించాలి. గుర్తుపెట్టుకోండి శాశ్వతమని జీవిస్తే కనుక అంతులేని దుఃఖానికి మీరు లోనవుతారు. అంతేకాదు ఆ దుఃఖంలో మీరు చేయవలసిన పని కూడా చేయకుండా దుఃఖపడుతూ కూర్చుంటారు.

భూమిమీద ఎన్నో సాధించాలని, ఎంతో జ్ఞానం సంపాదించాలని, ఎన్నో అనుభవాలు పొందాలని వచ్చి పొందకపోతే జన్మలు పెరుగుతాయి. పత్రి గారు చెప్పారు కదా ఏం కంగారు లేదు, ఎన్ని జన్మలు కావాలంటే అన్ని జన్మలు తీసుకో అంటారు. బుద్ధి ఉపయోగించినవాడు 400 జన్మలకే సాధించవలసింది సాధిస్తాడు. బుద్ధి ఉపయోగించనివాడు 1000 జన్మలు కూడా తీసుకోవచ్చు. ఇక్కడ పూర్తి అయిపోవాలనేమీ లేదు. అది నీ వివేకాన్ని

బట్టి ఉంటుంది.

నువ్వు నిర్ణయించుకో ఏమి కంగారు లేదు. చక్కగా భార్య బిడ్డలతో బాగా గడుపు, రోజూ సినిమాకి వెళ్ళు, ఫైవ్ స్టార్ హోటల్ కి వెళ్లి బాగా తిను, సముద్రంలో ఎన్ని రకాల జీవులు ఉన్నాయో వాటిన్నిటిని శుభ్రంగా తిని ఎంజాయ్ చెయ్యి, భూమిమీద ఎన్ని రకాల పక్షులు ఉన్నాయో అన్నిటిని తిను, ఎన్ని రకాల జంతువులు ఉన్నాయో అన్నీ తిను, సూపర్ మార్కెట్ కి వెళ్తే అన్నీ ఉంటాయి. సంపాదించుకుని చక్కగా తెచ్చుకొని కుటుంబం అంతా తినండి. కానీ ఫలితంగా ఏదో ఒక జన్మో, రెండు జన్మలో తిన్నందుకు నరకం అనుభవిస్తారు. తర్వాత మళ్ళీ తింటూ ఎంజాయ్ చేయండి. అలా అనుకునే వాళ్ళు ఎంతో మంది ఉంటారు.

ఏది ఏమైనా జీవితం అన్నది దుఃఖభరితము, దీంట్లోనుంచి తొందరగా బయట పడాలి, ఇలాంటివి ఇంతకుముందు ఎన్నో అనుభవించాను, ఇంకేం అనుభవిస్తాను! అని బుద్ధి ఉన్నవాడు తెలుసుకుంటాడు. నాకు కావాల్సింది ఎంజాయ్మెంట్ కాదు, ఎన్‌లైటెన్‌మెంట్ అని గ్రహిస్తాడు. ఎంజాయ్మెంట్ కోసం చూసేవాడు అజ్ఞాని, బుద్ధి లేనివాడు. ఎన్‌లైటెన్‌మెంట్ కోసం ప్రయత్నించేవాడు బుద్ధి ఉన్నవాడు, జ్ఞాని.

పత్రిగారు చెప్తే ఆక్షేపణగా ఉంటుంది మనకి. ఒక రొట్టె ముక్కా, ఆవకాయ తొక్క సరిపోదా? అంటారు. దాని అర్థం ఏమిటి? ఎందుకురా నాయనా వీటి మీద మమకారం! ఉంటే ఎంజాయ్ చెయ్యి. దానికోసం ఎందుకు తపన పడతావు? తాపత్రయ పడతావు? లేదని ఎందుకు బాధపడతావు? వాడెవడో తింటే నీకెందుకు? ఎన్లైటన్మెంట్ కోసం కృషి చేసి ఇదే ఆఖరి జన్మ చేసుకో అన్నారు.

అందుచేత శంకరాచార్యుల వారు బోధించినది అర్థం చేసుకుని జన్మలేని స్థితికి ఎదగండి. “శ్వాస మీద ధ్యాస” ధ్యానం చేయండి.

## తటవర్తి దంపతుల Zoom కార్యక్రమాలు చూడాలంటే?

a) ప్రతిరోజూ ఉదయం Zoom లో 4 to 6.30 a.m. Silence Meditation మరియు 6.30 to 7.30 a.m. వరకు **ఆత్మజ్ఞాన సందేశాలు**

Zoom I.D. :2413823868, Password : RAO

b) పై కార్యక్రమము 6.30 to 7.30 a.m. వరకు Youtubeలో కూడా Live ఇవ్వబడుతుంది.

c) ఎవరైతే TVR & TRL Whatsapp గ్రూపులో వుంటారో వారికి Zoom Link & You Tube Links మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా save చేసుకోవాలి.

d) తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే www.tst.org.in Open చేసిన తర్వాత Join in Whatsapp group లింక్ మీద నొక్కండి.

## తటవర్తి దంపతుల Website ద్వారా పొందే సమాచారము

website address : www.tst.org.in

a) తటవర్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరములు మరియు Google Maps Location తెలుసుకోవచ్చు.

b) తటవర్తి దంపతుల మొత్తం పుస్తకాలు PDF రూపంలో కలవు. వాటిని ఉచితంగా Download చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో వున్నాయి.

c) తటవర్తి దంపతుల సందేశాలు Concept వారీగా YouTube Play lists రూపంలో ఇవ్వడం జరిగింది.

d) తటవర్తి దంపతుల సందేశాల సారాంశము కొటేషన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది.


e) తటవర్తి దంపతుల ఫోటోలు కూడా చూడవచ్చు.

5. భీమవరంలో ప్రతి నెలా 1, 2, 3 తేదీలలో జరిగే ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణా తరగతుల రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నెంబరు : **సింధూర, 8555995217**

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) సత్యమార్గం - రూ.160/-
5) ధ్యాన శక్తి - రూ.130/-
6) ధ్యాన శాస్త్రం - రూ.130/-
7) ఆత్మ శాస్త్రం - రూ.120/-
8) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం -రూ.160/-
9) మరణించకముందే మరణించాలి - రూ.130/-
10) జీవిత సూక్ష్మాలు - రూ.130/-
11) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
12) గీతాసందేశం - రూ.120/-
13) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
14) భగవంతుడంటే - రూ.100/-
15) తెలుసుకోండి - రూ.100/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) మరణం తర్వాత జరిగేది తెలుసుకుంటే కలిగే లాభాలు- రూ.100/-
18) పత్రీజీ చెప్పిన శ్వాస మీద ధ్యాసా? పత్రీజీ చేయించిన మ్యూజిక్ మీద ధ్యాసా? ఏది సరైన ధ్యానం? - రూ.100/-
19) కర్మ సిద్ధాంతం - రూ.80/-
20) ధ్యానమంటే ? - రూ.80/-
21) త్రివిధాలు - రూ.80/-
22) ఉత్తమ పురుషుడు - రూ.80/-
23) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.70/-
24) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
25) జ్ఞాన జ్యోతి - రూ.70/-
26) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
27) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
28) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
29) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
30) బుద్ధుని సందేశాలు - రూ.70/-
31) భూతదయే దైవత్వం - రూ.70/-
32) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
33) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
34) ధర్మ సూక్ష్మాలు - రూ.70/-
35) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
36) బ్రహ్మాజ్ఞానం - రూ.60/-
37) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
38) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
39) అతీంద్రియ శక్తులు - రూ.60/-
40) ఆలోచించండి - రూ.60/-
41) నిర్వాణ మార్గం - రూ.60/-
42) ధ్యానులకు సూచనలు - రూ.60/-
43) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
44) సంకల్పమంటే? - రూ.50/-
45) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
46) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
47) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.40/-
48) ఛాంపియన్ అవ్వాలంటే? -రూ.40/-
49) బ్రహ్మాం అంటే? -రూ.40/-
50) శంకరాచార్యుల వారి జాగ్రత పంచకం -రూ.40/-
51) శంకరాచార్యుల వారి నిర్వాణ షట్కం -రూ.40/-
52) మహాత్ముల సందేశాలు - రూ.40/-
53) సత్యం - రూ.40/-
54) చక్రాలు - రూ.40/-
55) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
56) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
57) మౌన ధ్యానం - రూ.40/-
58) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
59) శాకాహారమే మానవాహారం - రూ.15/-
60) అహింస మరియు శాఖాహారం- రూ.15/-

పుస్తకముల కొరకు : **తటవర్తి వీర రాఘవరావు**, తటవర్తివారి వీధి,
భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్: 9440309812,



శంకరాచార్యులు వారు ఐదు విషయాలలో జాగ్రత్తగా ఉండండి అని చెప్పడం జరిగింది. జాగ్రత పంచకం అంటే 5 విషయాలలో జాగ్రత్తగా వుండాలని బోధించారు.

- తల్లి, తండ్రి, బంధువులు, అన్నదమ్ములు, ధనము, ఇల్లు ఇవి అన్నీ మిథ్యయే. ఇవి ఏవీ కూడా నిజంగా లేవు.
- ఈ జన్మ, వృద్ధాప్యము, భార్య, భర్త, సంసారము ఇవన్నీ దుఃఖ భరితాలు. ఇవి మళ్ళీ మళ్ళీ వస్తూనే ఉంటాయి.
- మనలోని జ్ఞానమనెడి విలువైన రత్నాలను దొంగిలించటానికి మన దేహములోనే కామము, క్రోధము, లోభము మొదలైన అరిషడ్ వర్గాలనే దొంగలు దాగి వున్నారు.
- మనుష్యులు ఎల్లప్పుడూ ఏదో ఆశకు, కర్మకు కట్టుబడి ఏవేవో ఆలోచనలతో జీవితాలు గడుపుతున్నారు. ఆయుర్ధాయం కరిగి పోతుందన్న విషయాన్ని గమనించరు.
- సంపదలన్నీ ఒక కల వంటివి, అంటే అశాశ్వతాలు. యవ్వనం పువ్వుతో సమానం. అంటే ఎప్పుడు వాడి నశిస్తుందో తెలియదు. ఆయుష్షు మెరుపు తీగ వలె చంచలమైనది.

కావున ఓ మానవులారా జాగ్రత్తగా వుండండి.

– బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు

రూ.40/-